ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

గురువారం 05, ఫిబ్రవరి 2026 16 పేజీలు


16వ పేజీలో...

## చిన్నతనం నుంచే పిల్లలకు మంచి విలువలు అందించాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ


2వ పేజీలో...

# కల్లూరు మున్సిపాలిటీని.. నెంబర్ 1గా తీర్చి దిద్దుతా

మంత్రి పొంగులేటి

ఎమ్మెల్యే, ఐడీసీ చైర్మన్ ఆధ్వర్యంలో కల్లూరు లో భారీ ర్యాలీ

బిఆర్ఎస్ నుంచి 100 కుటుంబాలు కాంగ్రెస్లో చేరిక

పార్టీ కార్యాలయం ను ప్రారంభించిన మంత్రి

**సత్తుపల్లి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

నియోజకవర్గంలో తొలిసారిగా ఏర్పడిన కల్లూరు మున్సిపాలిటీ నీ రాష్ట్రంలోనే అభివృద్ధిలో నెంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈనెల 11వ తేదీన జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికలు సందర్భంగా కల్లూరులో మంత్రి పొంగులేటి బుధవారం భారీ ర్యాలీతో ఎన్నికల రోడ్ షో ఎన్ఎస్పి నుండి ప్రధాన సెంటర్ లోని బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.

ఈ ర్యాలీలో మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే, ఐడీసీ చైర్మన్, ప్రజలకు అభివాదం చేసుకుంటూ వాహనంపై రాగా, మహిళలు కోలాటం నృత్యాలు, నెత్తిపై బిందెలో


2వ పేజీలో...

## హామీ నిలబెట్టుకోకపోతే.. నిలదీయండి

నిలువునా ఓడించండి

పేట మున్సిపాలిటీని రూ.45కోట్లతో అభివృద్ధి చేస్తాం

పట్టణంలో డిజిటల్ మోడల్ లైబ్రరి

రూ.5కోట్లతో పక్కా డ్రెయిన్స్

రూ.10కోట్లతో సిసి రోడ్లు

దొంతికుంట మురుగునీటి రీసైక్లింగ్

తన మూడేళ్ళకాలాన్ని దీనికోసమే వినియోగిస్తా

పత్రికా సమావేశంలో ఎంఎల్ఏ జారె

**అశ్వారావుపేట/ప్రభాతవార్త**

ఇప్పటికే చెప్పినట్లుగా కొత్తగా కొత్తగా ఏర్పడిన అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో సమస్త అభివృద్ధి కార్యక్రమాల కోసమని రూ. 45కోట్ల ప్రతిపాదనలు సిద్ధం చేయగా., ఇందులో 80శాతానికి పైగా నిధులు ఈపాటికే మంజూరైనట్లు స్థానిక శాసనసభ్యులు జారె. ఆదినారాయణ వెల్లడించారు. బుధవారం ఇక్కడ ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ., పట్టణ పరిధిలోని అనేక వాడల్లో మురుగునీటి పారుదల సమస్య తీవ్రంగా ఉన్నదన్నారు. ఇదివరకు జరిగిన కాంక్రీట్ డ్రెయిన్స్ నిర్మాణం ఓ క్రమపద్ధతిలో లేకుండా ఎర్త్ లెవెల్స్ పరిగణలోకి తీసుకోకుండా పూర్తిచేయడంతో



## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి

ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలి : ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:**

మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో

## ఖమ్మం నగరమంతా కాంగ్రెస్ ఉత్సవ వాతావరణం

తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు..

అర్ధరాత్రి నుంచే వేడుకలు ప్రారంభం

మెగా రక్త దాన శిబిరం విజయవంతం

యువసేన ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం



2వ పేజీలో...

## కల్లూరు మున్సిపాలిటీ రాష్ట్రంలోని "నెంబర్ వన్‌గా" తీర్చిదిద్దుతా

### మొదటి పేజీ తరువాయి..

పెట్టుకొని వినూత్న స్థాయిలో మహిళలు ర్యాలీలో పాల్గొనటం విశేషం. అనంతరం రోడ్ షోలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ తొలిసారిగా ఏర్పడ్డ ఈ మున్సిపాలిటీలో నూటికి నూరు శాతం వార్డులు గెలిపించి మున్సిపాలిటీ మీద కాంగ్రెస్ జెండాఎగరవేయాలని ప్రజలను కోరారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో చేయలేని అభివృద్ధి పనులు ఇందిరమ్మ పాలనలోకాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ రెండేళ్లలో ప్రతి నియోజకవర్గానికి నిరుపేదలకు 3,500 ఇల్లుచొప్పున, అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, సన్న బియ్యం, కళ్యాణ్ లక్ష్మి ్ర, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ పండు ఎన్నో పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దని మంత్రి పొంగిలేటి అన్నారు. ప్రజల కోసం పనిచేసే ఈ ప్రభుత్వాన్ని రేపు జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ఆశీర్వదించాలని మంత్రి పొంగులేటి ప్రజలను కోరారు. ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రెండేళ్ల కాలంలో సత్తుపల్లి నియోజకవర్గంలో కోట్లాది రూపాయల విలువైన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు మంజూరు అయ్యాయని, ప్రజల కోసం పనిచేసే ఈ ప్రభుత్వానికి మున్సిపాలిటీలోని 20 వార్డులను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర ఐడిసి చైర్మన్ మువ్వా విజయ బాబు, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు ప్రజలను కోరారు. కాంగ్రెస్లో చేరిన 100 కుటుంబాలు....కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కల్లూరు పట్టణం చెందిన ఉబ్బన ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో రాచపోలు రాజశేఖర్, వేముల చార్లెస్, వేమోనాని, తదితర వంద కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి రాష్ట్ర ఐడిసి చైర్మన్ మువ్వ విజయబాబు, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, దంపతుల ఆధ్వర్యంలో మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని కాంగ్రెస్ జెండాలు కప్పి సాదరంగా మంత్రి పొంగులేటి, ఐడీసీ చైర్మన్ మువ్వ, ఎమ్మెల్యే దంపతులు ఆహ్వానించారు. అదేవిధంగా మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా పట్టణంలో నూతనంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు,ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న 20 మంది కౌన్సిలర్ అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు హాజరైనవారిలో ఉన్నారు.

## హామీ నిలబెట్టుకోకపోతే నిలదీయండి

### మొదటి పేజీ తరువాయి..

వేస్ట్‌వాటర్ ఎక్కడికక్కడే పేరుకుపోతూ ఇబ్బందులు తెచ్చిపెడుతున్నదన్నారు. అందుకని పట్టణం మొత్తాన్నీ యూనిట్‌గా తీసుకుని తిరిగి శాస్త్రీయ పద్ధతిలో డ్రెయిన్స్ నిర్మించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఇందుకోసం ఎంత ఖర్చయినా లెక్కచేయకుండా టెక్నికల్ సర్వే చేయాలని ఆదేశించానని.,అవసరమైన పూర్తి నిధులను ప్రభుత్వంనుంచి తెప్పించే బాధ్యత తనదేనన్నారు. అదేవిధంగా అంతర్గత రహదారుల అంశం కూడా చాలా ప్రాధాన్యత సంతరించుకున్నదని.,ఎంత చేసిన ఇంకా కొన్నిచోట్ల సిసి రహదారుల అవసరం కనిపిస్తున్నందున.,వాటిని కూడా త్వరలోనే పూర్తిచేసి సంపూర్ణత సాధిస్తామన్నారు.

**పట్టణంలో డిజిటల్ మోడల్ లైబ్రరీ**

తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతానికి ఈ డిజిటల్ మోడల్ లైబ్రరీలు కేవలం రెండు ప్రధాన పట్టణాల్లో మాత్రమే ఉండగా.,మూడవది అశ్వారావుపేట లో ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు "ఆది" ప్రకటించారు. దీనికి రూ.1.50కోట్లు ఖర్చవుతాయని, పట్టణంలో ప్రతీ విద్యార్థినీ విద్యార్థికీ అందుబాటులో ఉండేవిధంగా ఈ అధునాతన గ్రంధాలయం ఉంటుందని, సివిల్స్, గ్రూప్స్, ఇత్యాది పరీక్షలకు ప్రిపేరయ్యేవారితో బాటు ఇతర అన్నివిద్యావసరాలూ ఇక్కడ ఉచితంగా తీర్చుకోవచ్చున్నారు.

**దొంతికుంట మురుగునీటి రీసైక్లింగ్**

పట్టణంలోని దొంతికుంట చెర్వు సుందరీకరణకు రూ.5కోట్ల నిధులివ్వడం, పనులు మొదలైపోవడం తెలిసిందే అయినప్పటికీ.,కొత్తగా ఈ పాండ్‌లో రూ.కోటితో వేస్ట్‌వాటర్ రీసైక్లింగ్ ప్లాంట్‌ని ఏర్పాటుచేసేందుకు యోచిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో కొన్నిచోట్ల ఈ ప్రయోగం సఫలమైనందున తానుకూడా దీనిమీద దృష్టి పెట్టినట్లు వివరించారు. ఈ అదనపు మంచినీటిని పట్టణ అవసరాలకు వాడుకోవచ్చుని, ఐతే ఏవిధంగా పట్టణంలోకి మళ్ళించాలనేదాని కోసంసమీక్షిస్తామన్నారు.

**మిషన్‌భగీరథ కి తోడు గ్రౌండ్ వాటర్**

పట్టణంలోని పుల్లలబజార్, వికలాంగుల కాలనీ, పేరాయగూడెం లోని కొన్ని ప్రాంతాలు ఇలా అనేక చోట్ల మిషన్‌భగీరథ నీటి సరఫరాలో అనేక సాంకేతిక అవరోధాలున్నాయని, అందువల్ల ఈ సమస్యని అధిగమించేందుకు ఓ ఉపాయాన్ని అమలు చేస్తున్నామన్నారు. 25 ప్రదేశాల్లో 25 బోర్‌వెల్స్ నిర్మాణానికి గానూ.,జియాలజిస్ట్‌ల సాయంతో పరీక్షలు జరిపామన్నారు. భూగర్భజలవనరుల లభ్యత ఆధారంగా బోర్ల నిర్మాణం పూర్తిచేసి., ఆ భగీరథ పైప్‌లైన్లకు ఈ గ్రౌండ్ వాటర్‌ని అనుసంధానిస్తామని, అవసరమైన చోట్ల గేట్‌వాల్స్ పెట్టి సక్రమ మంచినీటి సరఫరా కు అంతరాయం కలుగకుండా చూస్తామని ఆదినారాయణ పేర్కొన్నారు. అదేవిధంగా అంకమ్మచెర్వు మిగులు జలాల అంశాన్నికూడా పరిశీలిస్తున్నామన్నారు. సెంట్రల్ లైటింగ్ పనులు అతి త్వరలో పూర్తవుతాయని, అశ్వారావుపేట మున్సిపాలిటీ అభివృద్ధికోసం అవసరమైతే తన నియోజకవర్గ అభివృద్ధి నిధులనుంచి కూడా కేటాయిస్తూ కాపాడుకుంటానన్నారు. తనకు మిగిలిన మూడేళ్ళ కాలాన్ని ఇందుకోసమే వినియోగిస్తానని.,మాట నిలబెట్టుకోకుండా నడిరోడ్డున తనను నిలబెట్టండంటూ ఆయన భావోద్వేగాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పార్టీ ప్రముఖులు జూపల్లి రమేష్, ఆత్మా చైర్మెన్ సుంకవల్లి వీరభద్రరావు, పార్టీ మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, తమనంపూడి విజయ్‌కుమార్‌రెడ్డి, చెన్నారెడ్డి, నండ్రు రమేష్, జూపల్లి ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నతనం నుంచే పిల్లలకు మంచి విలువలు అందించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ**

**గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై పిల్లలకు చిన్నతనం నుంచే అవగాహన**

**జాతీయ బాలికల దినోత్సవ వేడుకలలో పాల్గొన్న అదనపు కలెక్టర్**

**ఖమ్మం, ఫిబ్రవరి 04, ప్రభాత వార్త :**
చిన్నతనం నుంచే పిల్లలకు మంచి విలువలు అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా మహిళా సాధికారిక కేంద్రం, మహిళాశిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని, జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బాలిక దినోత్సవ వేడుకల సందర్భంగా బాలల సదనం పిల్లలు స్వాగతం స్వాగతం అంటూ చేసిన నృత్య ప్రదర్శన, ఖమ్మం అర్బన్, రూరల్ ప్రాజెక్ట్ అంగన్వాడీ




పిల్లలు వెల్ బేబీషో ప్రదర్శన ఆకట్టుకొనగా, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై కేజీబీవీ విద్యార్థినులు నాటక ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ..ఖమ్మం జిల్లాలో చిన్నారి అనే ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి మహిళాశిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దాదాపు 1000 విద్యా సంస్థలలో పర్యటించి పిల్లలకు చిన్నతనంలోనే గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై అవగాహన కల్పించామని అన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై ప్రతి ఇంట్లో పిల్లలకు మనం అవగాహన కల్పించాలని, పిల్లలు ప్రతి విషయం మనతో పంచుకునేలా వారికి స్వేచ్ఛ కల్పించాలని అన్నారు. ఇంట్లో ఉన్న మగ, ఆడపిల్లలకు సమానంగా ఇతరులను ఎలా గౌరవించాలో నేర్పాలని అన్నారు. చిన్నతనం నుంచే సెల్ ఫోన్ పిల్లలకు అలవాటు చేయవద్దని అన్నారు. పిల్లల పెంపకం లోని ప్రతి దశలో తల్లిదండ్రులు భాగస్వామ్యం కావాలని అదనపు కలెక్టర్ అన్నారు. చిన్నతనం లోనే పిల్లలను క్రమశిక్షణలో పెట్టాలని అన్నారు. పిల్లలకు మంచి చదువుతో పాటు సంస్కారం కూడా ఇవ్వాల్సిన బాధ్యత మనపై ఉంటుందని అన్నారు. పిల్లలకు చిన్నతనం నుంచే ఇతరులను గౌరవిస్తూ సమానత్వంతో ఎలా జీవించాలో నేర్పాలన్నారు. పిల్లలు మన ప్రవర్తన నుంచి చాలా నేర్చుకుంటారని, ఇంట్లో మనం సమానత్వం పాటిస్తే పిల్లలు అది చూసి వారు అలాగే జీవిస్తారని అదనపు కలెక్టర్ తెలిపారు. మన ఇంట్లో పిల్లల మధ్య ఎటువంటి బేధ భావం చూపించకుండా పెంచాలని అదనపు కలెక్టర్ సూచించారు. అనంతరం గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై సమావేశంలో అదనపు కలెక్టర్ చర్చించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, సిడబ్ల్యుసి చైర్మన్, ప్రతినిధులు, సిడిపిఓ., డి.హెచ్.ఈ.డబ్ల్యూ సమీన్, సంబంధిత అధికారులు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి

**ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలి**

**సూచనలు చేసిన ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం క్రైమ్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:**
మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ తరఫున కట్టుదిట్టమైన చర్యలను చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశించారు. ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇందులో భాగంగానే జిల్లాలోని మూడు మున్సిపాలిటీల పరిధిలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులతో ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ 08 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 04 స్టాటిక్ సర్వేలయన్స్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్, ఇల్లందు, అశ్వారావుపేట మున్సిపాలిటీలకు ఈ నెల 11వ తేదీన జరగనున్న ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. జిల్లావ్యాప్తంగా మూడు మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 101 పోలింగ్ స్థానాలలోని 288 పోలింగ్ కేంద్రాలలో ఈ నెల 11వ తేదీన పోలింగ్ జరగనుంది. ఇందులో సాధారణ పోలింగ్ కేంద్రాలు 148, సున్నితమైన పోలింగ్ కేంద్రాలు 125 మరియు 15 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు తెలిపారు. మున్సిపాలిటీల వారీగా సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ ప్రజలు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎన్నికల పోటీలో నిలుచున్న అభ్యర్థులు తప్పనిసరిగా సంబంధిత అధికారుల వద్ద నుండి అనుమతులు పొందిన తర్వాతనే తమ ప్రచార కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. అనుమతులు లేనియెడల ఎన్నికల నియమావళి ప్రకారం అట్టి అభ్యర్థులపై కేసుల నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఓటర్లను ప్రలోభపరిచే విధంగా ఎవరైనా నగదు, మద్యం, ఇతరత్రా సామాగ్రిని అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై కూడా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పి వెంకన్న బాబు,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,డీసిఆర్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,కొత్తగూడెం 2టౌన్ సీఐ ప్రతాప్,1టౌన్ సీఐ కరుణాకర్, 3 టౌన్ సీఐ ఇంద్రాసేనారెడ్డి, పాల్వంచ సీఐ సతీష్, ఇల్లందు సీఐ సురేష్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఖమ్మం నగరమంతా కాంగ్రెస్ ఉత్సవ వాతావరణం

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం**

ఖమ్మం నగరంలో బుధవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నగరమంతా పండుగ వాతావరణాన్ని తలపించేలా కార్యకలాపాలు కొనసాగాయి. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు నిర్వహించారు. ప్రతి డివిజన్‌లో యువత ఉత్సాహంగా వేడుకలు జరిపారు. తుమ్మల యుగంధర్ పేరుతో నినాదాలు మార్మోగాయి. అభిమానులు భారీగా చేరి జన్మదినాన్ని పండుగలా తీర్చిదిద్దారు. నాయకుడి పట్ల ఉన్న అభిమానాన్ని ప్రజలు ఈ వేడుకల ద్వారా చాటారు. తుమ్మల యుగంధర్ సామాజిక సేవల పట్ల ఉన్న నిబద్ధతను గుర్తు చేశారు. నగరమంతా కాంగ్రెస్ జెండాలతో కళకళలాడింది. తుమ్మల యుగంధర్ జన్మదినం ఖమ్మానికి ప్రత్యేక గుర్తింపునిచ్చింది.

**డివిజన్ డివిజన్‌లో కేక్ కట్**

ఖమ్మం నగరంలోని అన్ని డివిజన్లలో తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. యువకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. తుమ్మల యువసేన నాయకుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు సాగాయి. ప్రతి డివిజన్‌లో పెద్ద కేక్‌లను కట్ చేసి సంబరాలు చేశారు. యువతలో తుమ్మల యుగంధర్ పట్ల ఉన్న అభిమానాన్ని ఇది ప్రతిబింబించింది. నాయకుడి సేవలను గుర్తు చేస్తూ ప్రసంగాలు చేశారు. పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషిని కొనియాడారు. తుమ్మల యుగంధర్ యువతకు ఆదర్శమని పలువురు అభిప్రాయపడ్డారు. కార్యకర్తల్లో ఉత్సాహం ఉరకలేసింది. జన్మదిన వేడుకలు రాజకీయ ఐక్యతకు నిదర్శనంగా నిలిచాయి.

## కామేపల్లిలో శివాలయం నిర్మాణానికికాసాని శేషరావు రూ.21 లక్షల 116 వితరణ

కామేపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:
మండల కేంద్రమైన కామేపల్లి లో నూత నంగా నిర్మిస్తున్న శివాలయంలో మహా మండపానికి ఖమ్మం పట్టణానికి చెంది న వాస్తవ్యులు కాసాని



శేషరావు 21 లక్షల 116 రూపాయలను వితరణగా బుధవా రం ఆలయ కమిటీకి అందజేశారు.దీంతో వారిని ఆలయ కమిటీ పక్షాన అభినం దించారు.కృతజ్ఞతలు తెలిపారు.వారిని ఆదర్శంగా తీసుకొని మరికొంతమంది దాతలు ఆలయ నిర్మాణానికి ముందుకు రావాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కన్వీనర్ గొట్టుపర్తి శివాజీ,ఆలయ కమిటీ సభ్యులు దమ్మాలపాటి శివాజీ, కేశగాని నాగయ్య, బండి శ్రీను, అజ్మీర రాందాస్, భూక్య శ్రీను నాయక్, ఎర్ర తిరుపతిరావు,కర్లపా టి రాజు, కోటగిరి రాము తదితరులు పాల్గొన్నారు.

## 12 ట్రాక్టర్‌లు సీజ్ చేసిన తహాశీల్దార్

అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:



అక్రమంగా మట్టి తోలకాలు చేస్తున్న 12 ట్రాక్టర్‌లను రెవెన్యూ అధికారులు బుధవారం పట్టుకొని సీజ్ చేశారు. మండల పరిధిలోని మొద్దులగూడెం నుండి గుర్రాలచెరువుకు నర్సరీకి ఉపయోగించి ఎర్రమట్టిని అక్రమంగా తరలిస్తుండగా తహాశీల్దార్ రామక ష్ణ, పోలీస్ సిబ్బందితో దాడులు చేశారు. ఈ క్రమంలో 12 ట్రాక్టర్‌లను అదుపులోకి తీసుకొని రెవెన్యూ కార్యాలయానికి తరలించి వాటిని సీజ్ చేసినట్లు తహాశీల్దార్ తెలిపారు.

## 10వ వార్డు బిజెపి అభ్యర్థి ముమ్మర ప్రచారం

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:
అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 10వ వార్డులో పోటీ చేస్తున్న బిజెపి పార్టీ అభ్యర్థి సోమిశెట్టి కొండ బుధవారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. బిజెపి నాయకులతో కలిసి వార్డు పరిధిలో గడప గడపకు తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. తనకు అవకాశం ఇస్తే వార్డు పరిధిలో నెలకొన్న సమస్యలను సత్వరం పరిష్కరిస్తానని, నిత్యం అందుబాటులో ఉంటానని ఒక్క అవకాశం ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం జరిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## గడప గడపకు ప్రచారంలో తాటి

అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:
అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికలలో బిఆరఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు బుధవారం గడప గడపకు ప్రచారంలో పాల్గొన్నారు. 10వ వాఉల్డో ప్రచారం నిర్వహించిన ఆయన అభ్యర్థి కోటగిరి కిషోర్‌న భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, గ్యారెంటీల పేరుతో మోసం చేసిందని ప్రజలు వీటిని గమనించాలని అన్నారు. మున్సిపాలిటీ పురోభివ ద్ధి కోసం బిఆరఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## రామచంద్రాపురంలో గడ్డి వాము దగ్ధం

తల్లాడ, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త
మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో తూము వెంకట



నర్సయ్యకు చెందిన వరి గడ్డి వాము దగ్ధమైంది. దోమల నివారణ కోసం పొగ పెట్టగా అది ఒకసారే వరిగడ్డి వాముకు అంటుకోవడంతో వెంటనే గడ్డి వాము దగ్ధమైంది. ఈ విషయమై రైతులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారమందించగా వారు వచ్చి మంటలను ఆర్పింది. ఈ మేరకు రైతు వెంకట నర్సయ్య తనను ప్రభుత్వమే ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మరో ఇసుక ట్రాక్టర్ పట్టివేత పిడి యాక్ట్ క్రింద కేసు నమోదు

### అక్రమాలకు అడ్డుకట్ట వేస్తున్న సీఐ అశోక్ రెడ్డి

అశ్వాపురం, ప్రభాతవార్త పిబ్రవరి 04
బుధవారం తెల్లవారుజామున అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి నేతృత్వంలో చింతిర్యాల కాలనీ వద్ద గోదావరి నుంచి అక్రమంగా ఇసుకను తీసుకు వస్తున్న డ్రైవర్ జ్ఞానేందర్ రెడ్డి వద్ద నుంచి ఇసుక ట్రాక్టర్ స్వాధీన పరుచుకొని సీజ్ చేసి పిడిపిపి యాక్ట్ క్రింద అతనిపై మరియు ట్రాక్టర్ ఓనర్ చల్లా కిరణ్ పైన కేసు నమోదు చేశారు. ఎవరైనా ఎటువంటి



అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తోలినట్లయితే వారి ట్రాక్టర్ సీజ్ చేయబడుతుంది అదేవిధంగా కేసు నమోదు చేయబడుతుంది అని అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి తెలిపారు.ప్రతి రోజు హెచ్చరిస్తున్నా నిబంధనలు ఉల్లంఘించి ఇసుకను అక్రమ రవాణా చేయటానికి ప్రయత్నిస్తున్నారని, ఇలాగే కొనసాగిస్తే చట్ట రీత్యా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని అక్రమ రవాణా దారులను హెచ్చరించారు.

## అట్రాసిటి కేసు కొట్టివేత

భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :
భద్రాచలం పట్టణం కు చెందిన ఇద్దరిపై 2020 లో నమోదైన ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు బుధవారం ఖమ్మం జిల్లా మూడవ అదనపు కోర్టు న్యాయమూర్తి కొట్టివేశారు. వివరాలలోకి వెళితే ... భద్రాచలం పట్టణానికి చెందిన రెడ్డి దుర్గాప్రసాద్, రెడ్డి వెంకట సమ్మయ్య పై 2020 లో కేసు నమోదు అవ్వగా... విచారణలో జరిగిన వాదో పవాదాల అనంతరము నేరం రుజువు కానందున కొట్టివేశారు. ముద్దాయిల తరుపున న్యాయవాది కొండపల్లి మహేశ్వర రావు వాదించారు.

## గంధసిరి వద్ద అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల దాడి

### రెండు ట్రాక్టర్లు సీజ్ - కేసు నమోదు

ప్రభాత వార్త ముదిగొండ
ముదిగొండ మండలం వల్లపురం సమీపంలో బుధవారం సాయంత్రం 7 గంటల సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ముదిగొండ పోలీసు సిబ్బంది అక్రమ ఇసుక రవాణాను గుర్తించి చర్యలు చేపట్టారు.గంధసిరి ప్రాంతంలోని మున్నేరు వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు సీజ్ చేశారు. ఈ ట్రాక్టర్లు చింతకాని మండలం తిరుమలపురం గ్రామానికి చెందిన మడిపల్లి సైదులు, అలాగే చినమండవకు చెందిన ఆత్మకూరి గోపికి చెందినవిగా గుర్తించారు.ఇన్స్పెక్టర్ మురళి ఆదేశాల మేరకు ఎస్ఐ టి. అశోక్ ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు కొనసాగిస్తామని పోలీసులు హెచ్చరించారు.




## అనారోగ్యంతో కేటీపీఎస్ ఉద్యోగి మృతి

నేలకొండపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:
మంగాపురంతండా కు చెందిన కేటీపీఎస్ ఉద్యోగి తేజావత్ బాస్ (57) అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడు తేజవత్ బాసుకు భార్య, ఇరువురు కుమారులు ఉన్నారు. మృతుడు పాల్వంచ కేటీపీఎస్ లో జేపీఏ, ఓడీఎస్ అండ్ టీ ఉద్యోగి గా పని చేస్తున్నాడు. ఇటీవల అనారోగ్యంకు గురై బాధపడుతూ బాసు మృతి చెందాడు. మరో మూడేళ్ల లో పదవీ విరమణ పొందనున్నారు. మృతుడు తేజావత్ బాసు గ్రామాభివృద్ధి లో కీలకపాత్ర పోషించేవారని స్థానికులు చెప్పారు. తేజావత్ బాసు మృతి సమాచారం తెలుసుకుని వివిధ శాఖల అధికారులు, స్థానికులు మృతదేహంను సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ని తెలియజేశారు. మంగాపురం తండా గ్రామ సర్పంచ్ ధీరావత్ ఆశోకరాణి, చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు ధీరావత్ రాధాకృష్ణమూర్తి మృతుడు తేజావత్ బాసు మృతదేహానికి సందర్శించి నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ బాలాజీ, ట్రాన్స్ కో డీఈఈ ధీరావత్ కోటేశ్వరరావు, తేజావత్ రామదాసు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఇళ్లకు ఇసుక లేదు! దోపిడీదారులకు కరువు లేదు!!

### సోలిపురం,కాకరవాయి రెవెన్యూ భూములలో భారీగా అక్రమ ఇసుక డంపులు.

### వందల ట్రిప్పుల అక్రమ ఇసుక డంపులు..

### కళ్ళు మూసుకున్న అధికారులు..!

తిరుమలాయపాలెం జనవరి 04 (ప్రభాత వార్త)
తిరుమలాయపాలెం మండల పరిధిలోని సోలిపురం, కాకరవాయి గ్రామాల పరిధిలోని రెవెన్యూ భూముల్లో అక్రమ ఇసుక డంపులు యథేచ్ఛగా నిల్వ ఉంచారు. చట్టాలను లెక్కచేయకుండా వందల ట్రిప్పుల ఇసుకను నిల్వ చేసి, రాత్రింబవళ్ళు అక్రమంగా తరలిస్తున్నారు. అక్రమ ఇసుక రవాణా స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ మైనింగ్, రెవెన్యూ అధికారులు చూస్తూ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. గ్రామాల్లో వందల ట్రాక్టర్లుతో ఇసుక తరలింపులు జరుగుతున్నా సంబంధిత అధికారులు నామ మాత్రపు దాడులు చేసి పక్షపాతం చూపిస్తున్నారని ప్రజల



నుండి వినిపిస్తున్న ఆరోపణలు..ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన "మన ఇసుక వాహనం" పథకం కాగితాలకే పరిమితమైందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమార్కులకు మాత్రం ఇసుక పుష్కలంగా దొరుకుతుండగా, పేదల కోసం నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు మాత్రం ఇసుక కరువవుతోందని లబ్ధిదారులు మొత్తుకుంటున్నారు. ఇంకా ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే,ఈ అక్రమ ఇసుకను మోతే మండల పరిధిలోకి తరలిస్తున్న కాంట్రాక్టర్లు యథేచ్ఛగా తరలిస్తున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇది స్థానిక వనరుల దోపిడీకి, ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టానికి దారితీస్తోందని, అక్రమ ఇసుక డంపులపై తక్షణమే గుర్తించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి

దుమ్ముగూడెం. ప్రభాతవార్త
దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగోలు గ్రామ సమీపంలో కాళికామాత దేవాలయం వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గంగోలు వద్దనున్న డబల్ బెడ్ రూమ్ నివాసి తెల్లం విద్యాసాగర( 20) మృతి చెందాడు మృతుడు విద్యాసాగర్ తన మోటార్ సైకిల్ పై అదే గ్రామానికి చెందిన మడకం అక్షయ్ తో కలిసి నడికుడి గ్రామం నుండి గంగోలు గ్రామానికి వస్తుండగా గుర్తు తెలియని వాహనం



ఢీకొనివెళ్ళిపోయింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన అతన్ని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో విద్యాసాగర్ మృతి చెందాడు అక్షయ్ కు గాయాలు కాగా చికిత్స పొందుతున్నాడు.మృతుడి తండ్రి తెల్లం నరసింహారావు ఫిర్యాదు మేరకు ఎస్ ఐ గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మోహన్ బాబు యూనివర్సిటీ గుర్తింపు రద్దు చేయాలి: ఎస్ఎఫ్ఐ




భద్రాచలం టౌన్,ప్రభాతవార్త :

మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకుని, యూనివర్సిటీ గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ గురువారం ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో జరుగుతున్న అక్రమాలను ప్రశ్నిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులను బౌన్సర్లను పెట్టి కిడ్నాప్ చేసిన వాళ్లను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల దగ్గర నుండి దాదాపు రూ.26 కోట్లను అక్రమంగా వసూలు చేసిన పరిస్థితి ఉందని, ఫీజుల దోపిడి చేస్తున్న మోహన్ బాబు యూనివర్సిటీ గుర్తింపు రద్దు చేసి యూనివర్సిటీలో జరుగుతున్న అక్రమాల పైన ప్రశ్నించిన విద్యార్థులను బెదిరించడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. అదేవిధంగా విద్యార్థి సంఘాలకు మోహన్ బాబు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిరంతరం విద్యార్థి సమస్యలపై ప్రశ్నించే విద్యార్థి నాయకుల జోలికి వస్తే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని అన్నారు. క్షమాపణలు చెప్పనియెడల మోహన్ బాబు ఇల్లు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు పాల్గొన్నారు.




# చీకటిలో వెలుగు నింపిన ప్రజా ప్రతినిధులు

## - శభాష్ సర్పంచ్ ,ఉపసర్పంచ్ అంటున్న ప్రజలు



బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ గ్రామపంచాయతీ ప్రజా ప్రతినిధులుగా ఇటీవల ఎన్నికై ప్రజా సమస్యలను పరిష్కరించడానికి నిత్యం గ్రామంలో పర్యటిస్తూ సమస్యలను గుర్తిస్తూ వాటిని పరిష్కరిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం గ్రామంలోని యాదవ బజారులో గొర్రెల కాపరులకు తమ కాలనీలో చివరి వరకు స్తంభం లేకపోవడంతో చీకటిగా ఉంటుందని గొర్రెల మంద దొంగతనానికి గురవుతున్నాయని, ఎన్నో ఏళ్లుగా చీకటిలో ఇబ్బందులు పడుతున్నామని, స్తంభాలు ఏర్పాటు చేయాలని గత పాలకవర్గాలకి ,విద్యుత్ శాఖ దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మందా నాగరాజు ఉపసర్పంచ్ గుండె వెంకన్నల దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే విద్యుత్ శాఖ వారి కోసం వేచి చూడక విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలంటే సమయం పట్టే అవకాశం ఉండడంతో తాత్కాలికంగా నైనా సమస్యను పరిష్కరించాలని మంచి ఉద్దేశంతో వారే స్వయంగా లైటును, వైరును తెప్పించి స్వయంగా సామాన్యుడు ప్రజాప్రతినిధి అయితే సమస్యను తానే పరిష్కరిస్తారు అనేందుకు ఉదాహరణగా ఇరువురు అప్పటికప్పుడు నిచ్చెన తెప్పించి స్వయంగా గొర్రెల కాపరులకు చీకటి నుంచి వెలుగు రప్పించేందుకు అక్కడ ఉన్న చెట్టుకు లైటును ఏర్పాటు చేయించి తాత్కాలికంగా వెలుగును తెప్పించారు. దీంతో కాలనీ ప్రజలు శబాష్ ప్రజాప్రతినిధులు అంటూ అభినందించారు. ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న సమస్యను తాత్కాలికంగా పరిష్కరించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం దిశగా స్తంభాలు ఏర్పాటు చేసి పూర్తిస్థాయి విద్యుత్ అందించేందుకు కృషి చేస్తామని సర్పంచ్ మందా నాగరాజు ఉపసర్పంచ్ గుండె వెంకన్నలు కాలనీవాసులకు హామీ ఇచ్చారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సామాన్యుడు ప్రజాప్రతినిధులు అయితే సామాన్యులకు న్యాయం జరుగుతుంది అని పలువురు రాజకీయ విశ్లేషకులు మేధావులు ప్రజాసంఘాలు ఇరువురి ప్రజాప్రతినిధులను అభినందించారు.

# బాల్యమిత్ర బృందం సేవలు అభినందనీయం

## - భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం

భద్రాచలం టౌన్,ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని గ్రథాలయానికి కామిశెట్టి కృష్ణార్జునరావు బాల్యమిత్ర బృందం, పూర్వ విధ్యార్ధులచే రీడింగ్ టేబుల్స్, ఫ్యాడ్స్ లను భద్రాచలం శాసనసభ్యులు డా. తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా డా. వెంకట్రావు మాట్లాడుతూ... నన్నపనేని (కొర్రాజుల గుట్ట) స్కూల్లో చదువుకున్న పూర్వ విధ్యార్ధులు కలిసి బాల్యమిత్ర బృందంగా ఏర్పడి, వారు చదువు కున్న స్కూల్ కి లైబ్రరీ కి కావలసిన పుస్తకాలు, ఫర్నిచర్ అందిచటం, వారి సహ విద్యార్ధులకు అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహకారాన్ని అందించటం, గత ఐదు సంవత్సరాల నుండి, భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తిరు కళ్యాణానికి విచ్చేయు భక్తులకు దాహార్తి తీర్చేందుకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ మొదలగు కార్యక్రమాలే కాకుండా తాజాగా శాఖ గ్రంధాలయం విద్యార్థులు చదువుకోనుటకు అనువైన బల్లలు, ఫ్యాడ్స్ అందించటం వంటి చక్కటి సేవా కార్యక్రమాలు చేపడుతున్న బాల్యమిత్ర బృందం వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. చదువు ఒక్కటే మనిషి అభ్యున్నతికి తోడ్పడుతుందని,ప్రతి ఒక్కరు మన ఊరికి మన వంతుగా చేతనైన సహాయం చేయటం అలవాటుగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూనెం కృష్ణ దొర, టౌన్ ఎస్. ఐ. రామకృష్ణ, రమాకాంత్, భీమవరపు వెంకట రెడ్డి,లకావత్ వెంకటేశ్వర్లు, రామకృష్ణ, పడిసిరి శ్రీనివాస్, గ్రీన్ భద్రాద్రి ఫాస్ట్ ప్రెసిడెంట్ డా. గోళ్ళ భూపతిరావు, నాగ సూర్యనారాయణ, లైబ్రేరియన్ జానీ, పూర్వ విధ్యార్ధులు కామిశెట్టి కృష్ణార్జునరావు, మల్లాడ శ్రీధర్, కప్పెర శ్రీను, ఖాదర్ బాషా, అడ్డాల నారాయణ స్వామి, చేకూరి రామ్మోహన్ రావు, ఆనంద పాల్, పూసం బాపనయ్య, మాధవ రావు, దారా మహేశ్వర రావు లైబ్రరీ లో చదువుకునే విధ్యర్థినీ విధ్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ ఊరేగింపుతో "దేవతా నిషానులు" గుడికి రాక

## - మారాయిగూడెం జాతరకు తరలివచ్చిన భక్తజనం



దుమ్ముగూడెం ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలంలోని చత్తీస్గడ్ సరిహద్దునున్న మారాయిగూడెం గ్రామంలో గిరిజన ఇలవేల్పు దేవతలైన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు బుధవారం భక్తులు తరలివచ్చారు ఈనెల మూడవ తేదీ నుండి ఏడవ తేదీ వరకు మారాయిగూడెం గ్రామంలో శ్రీ సమ్మక్క సారలమ్మల జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది జాతర రెండవ రోజు గిరిజన సాంప్రదాయ నృత్యాలతో డప్పు వాయిద్యాలతో పూనకాలతో దేవత నిశానులను గుడికి తీసుకువచ్చారు రాత్రి 10 గంటలకు సారలమ్మ దేవత గుడికి వచ్చుట తదితర కార్యక్రమాలు వైభవంగా జరిగాయి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు అనేకమంది భక్తులు మారాయిగూడెం గ్రామం వచ్చి శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద పూజలు నిర్వహించారు ఇదిలా ఉండగా గురువారం తల్లి దేవత సమ్మక్క గుట్ట నుండి గుడికి వచ్చే కార్యక్రమం అంగరంగ వైభవంగా జరగనుంది జాతరకు వచ్చే భక్తులు సౌకర్యార్థం ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను చేసింది దేవరబాలలుగా సోడి శాంతమ్మ మడకం అచ్చమ్మలు నిర్వహించనున్నారు ఈ కార్యక్రమాల్లో జాతర కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపులకు నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పించాలి



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** ఏజెన్సీ మున్నూరు కాపులకు నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పించాలని మున్నూరు కాపు సంఘం దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు పూదోట సూరిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏజెన్సీ అభివృద్ధిలో మున్నూరు కాపుల పాత్ర కీలకమని, కానీ రాజకీయంగా, సామాజికంగా వారికి దక్కాల్సిన గుర్తింపు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచలం నియోజకవర్గం లో గిరిజనులు, దళితుల తర్వాత అత్యధికంగా మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందినవారు అత్యధికంగా ఉన్నారన్నారు. భద్రాచలం నియోజకవర్గం లోని భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం, వాజేడు మండలాల్లో సుమారు 25 వేల నుండి 30 వేల జనాభా వరకు మున్నూరు కాపులు ఉన్నారన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో వ్యవసాయమే జీవనాధారంగా ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహిస్తూ గిరిజన రైతాంగాన్ని సన్న, చిన్న కారు రైతులుగా తయారుచేసిన ఘనత మున్నూరు కాపులకు దక్కుతుందన్నారు.చర్ల పిఏసిఎస్ చైర్మన్ పదవి బండారు రామకృష్ణ కు ఇవ్వాలని భద్రాచలం నియోజకవర్గం లో గెలుపు ఓటములను శాసించే జనాభా ఉన్న మున్నూరు కాపుల కు అత్యధికంగా నామినేటెడ్ పదవులు ఇవ్వాలని సూరిబాబు డిమాండ్ చేశారు చర్ల మండలంలో కాంగ్రెస్ పార్టీకి ఆది నుండి వీర విధేయుడిగా ఉంటున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బండారు రామకృష్ణ కు చర్ల పిఏసిఎస్ చైర్మన్ పదవి ఇవ్వాలన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు సైతం బండారు రామకృష్ణ కు చైర్మన్ పదవి హామీ ఇవ్వడంజరిగిందన్నారు దీంతోపాటు నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తున్న సీనియర్ నాయకులకు, యువతకు పార్టీ పదవులతో పాటు, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ట్రస్ట్ బోర్డు డైరెక్టర్లుగా, పిఏసిఎస్ డైరెక్టర్లుగా అవకాశం ఇవ్వాలన్నారు ఏజెన్సీ ప్రాంత నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పించడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొంతమంది ప్రముఖులకు మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో విజ్ఞప్తులు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# డిగ్రీ కళాశాలలో క్రియేటింగ్ సేఫ్ క్యాంపస్

## - విద్యార్థినిలకు అవగాహన కల్పించిన ఎస్ఐ స్వప్న

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ జాన్ మిల్టన్ ఆధ్వర్యంలో షీ టీం సహకారంతో క్రియేటింగ్ సేఫ్ క్యాంపస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా భద్రాచలం టౌన్ ఎస్ఐ జి. స్వప్న ముఖ్య అతిథిగా పాల్గొని, విద్యార్థిని విద్యార్థులుకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# ఏకలవ్య మోడల్ స్కూల్లో ప్రవేశాలకై దరఖాస్తుల ఆహ్వానం

## - ఐటీడీఏ పీవో బి.రాహుల్



భద్రాచలం ప్రభాతవార్త : 202627 విద్యాసంవత్సరమునకు తెలంగాణ ప్రభుత్వ ఏకలవ్య మోడల్ సంక్షేమ విద్యాలయాల్లో ఆరవ తరగతిలో ప్రవేశంనకు గిరిజన విద్యార్థిని విద్యార్థులు సులభంగా దరఖాస్తు చేసుకోవడానికి ఐటీడీఏ భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఈ ఎం ఆర్ ఎస్ పాఠశాలల్లో ప్రవేశాల కొరకు దరఖాస్తులు చేసుకోవడానికి ఐదవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల యొక్క పాస్పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డు, ఐదవ తరగతి స్టడీ సర్టిఫికేట్, రేషన్ కార్డ్, కులం, ఆదాయ ధృవీకరణ పత్రం జిరాక్స్ ప్రతులు తీసుకొని వంద రూపాయలు చెల్లించి ఆన్లైన్ ద్వారా ఎంట్రన్స్ పరీక్షలకు అప్లై చేసుకోవాలని ఆయన తెలుపుతూ ఇట్టి సదా అవకాశాన్ని విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## అభయ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తుమ్మల ప్రత్యేక పూజలు



**ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 4(ప్రభాతవార్త):**

ఖమ్మం కార్పొరేషన్ నాలుగవ డివిజన్ యుపిఎస్ కాలనీలో వెలసియున్న స్వయంభు శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి ఆలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు, కాంగ్రెస్ యువజన నాయకుడు తుమ్మల యుగంధర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం యుగంధర్ పుట్టిన రోజు సందర్భంగా స్వామి వారికి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ కమిటీ యుగంధర్ ను స్వాగతం పలికి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అల్లిక అంజయ్య,ప్రధాన కార్యదర్శి బెల్లి కొండలరావు, గౌరవ అధ్యక్షులు బొల్లి కొమరయ్య, గౌరవ సలహాదారులు పల్లెబోయిన చంద్రయ్య, స్థానిక కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి,మేకల వీరన్న, ఉపాధ్యక్షులు బందు వెంకటేశ్వర్లు, అల్లిక వీరబాబు, పురం తిరుపతయ్య, భువనగిరి వీరయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## రాజకీయాల్లో యువత ముందుకు రావాలి

**- సీనియర్ కాంగ్రెస్ నాయకుడు శెట్టి**



**ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 4(ప్రభాతవార్త):**

రాజకీయాలలో యువత ముందుకు రావాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు అన్నారు. బుధవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు కాంగ్రెస్ యువజన నాయకుడు తుమ్మల యుగంధర్ పుట్టినరోజు సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో వారిని కలిసిజన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఎండి ఖాదర్ బాబు రావూరి సైదుబాబు ఆళ్ళ అంజిరెడ్డి గజ్జల వెంకన్న సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి నల్లమల వేణు నల్లమల ఆనందు నాళం సతీష్ శుభాకాంక్షలు తెలిపారు.

## చిన్నతనం నుంచే పిల్లలకు మంచి విలువలు అందించాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ**

**- గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై పిల్లలకు చిన్నతనం నుంచే అవగాహన**

**- జాతీయ బాలికల దినోత్సవ వేడుకలలో పాల్గొన్న అదనపు కలెక్టర్**



**ఖమ్మం, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త :** చిన్నతనం నుంచే పిల్లలకు మంచి విలువలు అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా మహిళా సాధికారిక కేంద్రం, మహిళాశిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని, జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బాలిక దినోత్సవ వేడుకల సందర్భంగా బాలల సదనం పిల్లలు స్వాగతం స్వాగతం అంటూ చేసిన నృత్య ప్రదర్శన, ఖమ్మం అర్బన్, రూరల్ ప్రాజెక్ట్ అంగన్వాడీ పిల్లలు వెల్ బేబీషో ప్రదర్శన ఆకట్టుకొనగా, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై కేజీబీవీ విద్యార్థినులు నాటక ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ..ఖమ్మం జిల్లాలో చిన్నారి అనే ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి మహిళాశిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దాదాపు 1000 విద్యా సంస్థలలో పర్యటించి పిల్లలకు చిన్నతనంలోనే గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై అవగాహన కల్పించామని అన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై ప్రతి ఇంట్లో పిల్లలకు మనం అవగాహన కల్పించాలని, పిల్లలు ప్రతి విషయం మనతో పంచుకునేలా వారికి స్వేచ్ఛ కల్పించాలని అన్నారు. ఇంట్లో ఉన్న మగ, ఆడపిల్లలకు సమానంగా ఇతరులను ఎలా గౌరవించాలో నేర్పాలని అన్నారు. చిన్నతనం నుంచే సెల్ ఫోన్ పిల్లలకు అలవాటు చేయవద్దని అన్నారు. పిల్లల పెంపకం లోని ప్రతి దశలో తల్లిదండ్రులు భాగస్వామ్యం కావాలని అదనపు కలెక్టర్ అన్నారు. చిన్నతనం లోనే పిల్లలను క్రమశిక్షణలో పెట్టాలని అన్నారు. పిల్లలకు మంచి చదువుతో పాటు సంస్కారం కూడా ఇవ్వాల్సిన బాధ్యత మనపై ఉంటుందని అన్నారు. పిల్లలకు చిన్నతనం నుంచే ఇతరులను గౌరవిస్తూ సమానత్వంతో ఎలా జీవించాలో నేర్పాలన్నారు. పిల్లలు మన ప్రవర్తన నుంచి చాలా నేర్చుకుంటారని, ఇంట్లో మనం సమానత్వం పాటిస్తే పిల్లలు అది చూసి వారు అలాగే జీవిస్తారని అదనపు కలెక్టర్ తెలిపారు. మన ఇంట్లో పిల్లల మధ్య ఎటువంటి బేధ భావం చూపించకుండా పెంచాలని అదనపు కలెక్టర్ సూచించారు. అనంతరం గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై సమావేశంలో అదనపు కలెక్టర్ చర్చించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, సిడబ్ల్యుసి చైర్మన్, ప్రతినిధులు, సిడిపిఓ., డి.హెచ్.ఈ.డబ్ల్యూ సమీన్, సంబంధిత అధికారులు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌కు అవగాహనే ప్రధమ చికిత్స

**- తొలి దశలో గుర్తిస్తే నివారణ సాధ్యం**

**- జెమ్‌కేర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ**

**ఖమ్మం వైద్య విభాగం, ఫిబ్రవరి 4(ప్రభాతవార్త):**



నేటి సమాజంలో క్యాన్సర్ కు అవగాహనే ప్రధమ చికిత్స, తొలి దశలోనే గుర్తిస్తే నివారణ సాధ్యం అని పలు క్యాన్సర్ నిపుణులు అంటున్నారు.బుధవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా నగరం లోని జెమ్‌కేర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో ప్రజల్లో క్యాన్సర్ పై అవగాహన పెంపొందించేందుకు క్యాన్సర్ అవగాహన వాకథాన్ నిర్వహించారు. క్యాన్సర్ నివారణ, తొలిదశ గుర్తింపు (ఎర్లీ డిటెక్షన్), సమయానుకూల చికిత్స గురించి ప్రజలకు అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యం గా ఈ వాకథాన్ నిర్వహించామన్నారు. క్యాన్సర్ చికిత్సలో అవగాహనే మొదటి అత్యంత ముఖ్యమైన అడుగు అనే బలమైన సందేశం ప్రజలకు చేరాలన్నారు."క్యాన్సర్ కు అవగాహనే ప్రధమ చికిత్స" అనే నినాదం తో ఈ వాకథాన్ ఉదయం 7:00 గంటలకు పెవిలియన్ గ్రౌండ్ నుండి ప్రారంభమై, గవర్నమెంట్ హాస్పిటల్, ఇల్లందు క్రాస్ రోడ్ మీదుగా జెమ్‌కేర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ వద్ద ముగిసింది. వివిధ వయస్సుల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, క్యాన్సర్ అవగాహనకు తమ మద్దతును తెలిపారు.ఈ సందర్భంగా జెమ్‌కేర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ సీనియర్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ సుధాకర్ కొల్లపాటి మాట్లాడుతూ.. ఈ వాకథాన్ ప్రధాన లక్ష్యం ప్రజలకు క్యాన్సర్‌కు సంబంధించిన సాధారణ లక్షణాలు, ప్రమాదకర కారణాలు (రిస్క్ ఫ్యాక్టర్స్), అలాగే తొలిదశలో స్క్రీనింగ్ ఎంత ముఖ్యమో వివరించడం అని తెలిపారు. ఖమ్మం వంటి టియర్3 నగరాల్లో అవగాహన లోపం మరియు ఆలస్యంగా ఆసుపత్రికి రావడం వల్ల చాలా సందర్భాల్లో క్యాన్సర్ చివరి దశల్లో గుర్తించబడుతోందన్నారు. ఈ వాకథాన్ ద్వారా తొలిదశ అవగాహన అనేక ప్రాణాలను కాపాడగలదని, కుటుంబాలపై పడే మానసిక , ఆర్థిక భారం తగ్గించవచ్చని స్పష్టం చేశారు. ఒకప్పుడు క్యాన్సర్ ప్రాణాంతక వ్యాధిగా భావించబడినప్పటికీ, నేటి ఆధునిక వైద్యంతో తొలిదశలో గుర్తిస్తే చాలా క్యాన్సర్లు పూర్తిగా నయం కావచ్చని తెలిపారు. అయినప్పటికీ, అవగాహనే ఇంకా అతిపెద్ద సవాలుగా ఉందన్నారు. కాబట్టి చిన్న లక్షణాలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.అనంతరం జెమ్‌కేర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ సీనియర్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ నుక్కసాని సుబ్బారావు, సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్.హరీష్ రావూరి, ఆంకోపాథాలజిస్ట్ డాక్టర్ అమృత జి లు మాట్లాడుతూ..జెమ్‌కేర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో ఒకే చోట సంపూర్ణ క్యాన్సర్ చికిత్స అందుబాటులో ఉందని తెలిపారు. ఇక్కడ 4డి ట్రూ బీమ్ రేడియేషన్ థెరపీ వంటి ప్రపంచస్థాయి ఆధునిక సాంకేతికతతో పాటు, ఖచ్చితమైన నిర్ధారణకు ఉపయోగపడే అత్యాధునిక పి ఈ టి సి టి స్కానర్ సౌకర్యం ఉందన్నారు. అనుభవజ్ఞులైన ఆంకాలజీ వైద్య బృందం ఆధునిక మౌలిక వసతులతో, ఖమ్మం మరియు పరిసర జిల్లాల ప్రజలకు ప్రపంచ స్థాయి క్యాన్సర్ చికిత్సను దగ్గరగా అందించడమే సంస్థ లక్ష్యమని తెలిపారు.

## అట్టహాసంగా తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు

**- అభిమానుల రక్తదాన శిబిరం విజయవంతం**



**ఖమ్మం టౌన్, ఫిబ్రవరి 04 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వర్ రావు తనయుడు తుమ్మల యుగందర్ జన్మదిన వేడుకలు జిల్లా లోని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో ద్వీప్ రాంప్రసాద్ మరియు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రయ సేవా సొసైటీ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలు, తలసేమియా చిన్నారులకు రక్తదాన శిబిరం నిర్వహించారు. అనంతరం రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు.

## వికసిత్ భారత్ జాతీయ స్థాయి పోటీలలో మెరిసిన ఎస్‌బిఐటి విద్యార్థి



**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:**

భారత ప్రభుత్వ యువజన మరియు క్రీడల మంత్రిత్వశాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2026 పోటీలలో తమ కళాశాలకు చెందిన సి.యస్.ఈ.. విద్యార్థి కె. శివ కౌశిక్ పాల్గొన్నట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. జాతీయ స్థాయిలో తమ విద్యార్థి పాల్గొనడం కేవలం తమ కళాశాలకు, ఖమ్మం జిల్లాకు మాత్రమే కాక తెలంగాణా రాష్ట్రానికి గర్వకారణం అని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా విద్యార్థి శివ కౌశిక్ ను కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం అభినందించారు. 2047వ సంవత్సరానికి యువతను శక్తివంతులుగా చేసే ఆశయంతో నిర్వహించే "వికసిత్ భారత్ 2047" అనే కార్యక్రమంలో భాగంగా తమ కళాశాల భాగస్వామ్యం కావడం హర్షించదగ్గ విషయమని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి పోటీలలో విజేతలుగా నిలిచిన 3000 మందిని జాతీయ స్థాయిలో ఐడియా ప్రదర్శించేందుకు ఆహ్వానించారని, ఇందులో తమ విద్యార్థి నిలవడం తమకు గర్వకారణమని కళాశాల వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ , ఇన్నోవేషన్ సెల్ బాధ్యులు మురళీమోహన్, పి. అశ్విణి , అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివ ప్రసాద్, సి.యస్.ఈ. విభాగ అధిపతి సుప్రియమీనన్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలే సామాజిక న్యాయానికి మార్గదర్శకాలు

**- జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:**



మహనీయులు ప్రతిపాదించిన ఆశయాలు, సిద్ధాంతాలే సామాజిక న్యాయం సాధించేందుకు మార్గదర్శకాలని జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అన్నారు. తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మ గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటాలకు జిల్లా అదనపు కలెక్టర్ పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ రంగాలలో సమానత్వం సాధించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఎంతో కీలకమని అన్నారు. కుల సర్వే నిర్వహణతో పాటు షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణ దిశగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు సమాజంలోని వెనుకబడిన చివరి వ్యక్తికీ తగిన వనరులు, ప్రాతినిధ్యం మరియు ఆత్మగౌరవం కల్పించేందుకు దోహదపడతాయని తెలిపారు. సామాజిక న్యాయం సాధించాలంటే మహనీయులు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. అందరి అభ్యున్నతే లక్ష్యంగా మహాత్మ గాంధీ కలలుగన్న "సర్వోదయం" భావన, అణగారిన వర్గాల విద్య, గౌరవం కోసం మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన పోరాటం, అలాగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బోధించిన సామాజిక ప్రజాస్వామ్య విలువలు ప్రతి పౌరునికీ నిరంతర ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు. ఈ విలువలను ఆచరణలోకి తీసుకువచ్చినప్పుడే సమానత్వం, న్యాయం సాకారమవుతాయని స్పష్టం చేశారు. అనంతరం తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని అధికారులు, సిబ్బందితో కలిసి సామూహిక ప్రతిజ్ఞ చేశారు. వివక్ష లేకుండా ప్రతి వ్యక్తిని గౌరవిస్తామని, సమానత్వం, న్యాయం మరియు గౌరవం కోసం నిలబడతామని, ఏ రూపంలోనైనా అన్యాయాన్ని సమర్థించబోమని ప్రతిజ్ఞ చేశారు. దయ, సానుభూతితో సమాజంలోని ప్రతి ఒక్కరినీ చూడడంతో పాటు వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం తమ గళాన్ని వినిపిస్తామని తెలిపారు. రాజ్యాంగ సూత్రాలను పరిరక్షిస్తూ, న్యాయమైన, సామరస్యపూర్వకమైన మరియు సాధికారత కలిగిన తెలంగాణ రాష్ట్రం, భారతదేశ నిర్మాణానికి కృషి చేస్తామని వారు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి విజయలక్ష్మి, కలెక్టరేట్ పరిపాలనాధికారి అనంత రామకృష్ణ, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి సంజీవరావు, జిల్లా సహకార శాఖ అధికారి ఎ. శ్రీనివాస్, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, పౌరసరఫరాల శాఖ మేనేజర్ ఎస్. త్రినాథ్ బాబు, అన్ని శాఖల జిల్లా అధికారులు, కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# రోజుకు 2.2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి జరగాలి...

- నాణ్యతకు అధిక ప్రాధాన్యతనిస్తూ లక్ష్యాలు సాధించాలి
- 2.4 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరపాలి
- 15.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తొలగింపు లక్ష్యంగా పనిచేయాలి
- ఏరియా జీఎంలకు సీఎండీ డి.కృష్ణ భాస్కర్ ఆదేశం

**కొత్తగూడెం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:**



నిర్దేశిత లక్ష్యాల సాధనతో పాటు ముఖ్యంగా నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నాణ్యత గల బొగ్గును మాత్రమే వినియోగదారులు కోరుతున్నారని, ఈ దిశగా అన్ని రకాల చర్యలు తీసుకోవాల్సిందిగా సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ డి. కృష్ణ భాస్కర్ అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఆయన బొగ్గు ఉత్పత్తి, రవాణా, నాణ్యత తదితర అంశాలపై సంస్థ డైరెక్టర్లు మరియు అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు బొగ్గు మార్కెట్లో వినియోగదారులు తమకు అవసరమైన నాణ్యత గల బొగ్గును మాత్రమే స్వీకరిస్తున్నారని, కనుక బొగ్గు పరిమాణం కన్నా బొగ్గు నాణ్యతా ప్రమాణాల పెంపుదలకు గట్టి చర్యలు తీసుకోవాలని ప్రతీ అధికారి, ఉద్యోగి ఈ దిశగా శ్రమిస్తేనే సంస్థకు భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ఏడాది పలు కారణాల వల్ల నెలవారీ ఉత్పత్తి లక్ష్యాల సాధనలో కొంత వెనుకబడి ఉన్నామని, అయినప్పటికీ ఈ ఆర్థిక సంవత్సరం చివరి వరకు ప్రతి రోజూ కనీసం 2.20 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.40 లక్షల టన్నుల బొగ్గు రవాణా, 15.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగింపు లక్ష్యంగా పనిచేయాలన్నారు, ఈ కార్యక్రమంలో వివిధ ఏరియాల జనరల్ మేనేజర్లు తమ ఏరియాల్లో సాగుతున్న ఉత్పత్తి ప్రక్రియను వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (పర్సనల్, ఫైనాన్స్) గౌతమ్ పొట్రు, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం. తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్) బి. వెంకన్న, జీఎం (కో ఆర్డినేషన్ మార్కెటింగ్) టి. శ్రీనివాస్, కార్పొరేట్ జీఎంలు, అన్ని ఏరియాల జీఎంలు, అధికారులు పాల్గొన్నారు.

# త్రివేణి విద్యార్థినికి రాష్ట్ర స్థాయి ఘన విజయం

**లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:**



సుచిర్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్ఠాత్మక సి.వి. రమణ్ టాలెంట్ టెస్ట్లో కొత్తగూడెం త్రివేణి స్కూల్కు చెందిన 6వ తరగతి విద్యార్థిని కె. శ్రేషా రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంక్ సాధించి విశేష ప్రతిభను చాటింది. ఈ సందర్భంగా హైదరాబాద్లోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ తెలుగు సినీ నటుడు శ్రీకాంత్ చేతుల మీదుగా కె. శ్రేషాకు నగదు బహుమతి, ట్రోఫీ అందజేశారు. ఈ అసాధారణ విజయంపై త్రివేణి స్కూల్ డైరెక్టర్లు జి. వీరేంద్ర చౌదరి, జి. జగదీష్ విద్యార్థినిని అభినందిస్తూ, ఆమెకు ఇది గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ అభినందన కార్యక్రమంలో సి.ఆర్.ఓ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ సింగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని శ్రేషాను ఘనంగా సత్కరించారు. ఈ విజయంతో త్రివేణి స్కూల్ మరోసారి విద్యారంగంలో తన ప్రతిభను చాటిందని పాఠశాల యాజమాన్యం తెలిపింది.

# అమరజీవి కామ్రేడ్ మఖ్దూం మొహిఉద్దీన్ జయంతి

**కొత్తగూడెం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :**



కొత్తగూడెం శేషగిరిభవన్లో బుధవారం ఉదయం అమరజీవి కామ్రేడ్ మఖ్దూం మొహిఉద్దీన్ 118వ జయంతి కార్యక్రమం సందర్భంగా వారి చిత్రపటం కి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యదర్శి వంగా వెంకట్, కార్పొరేట్ బ్రాంచి కార్యదర్శి. రమణ మూర్తి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వంగ వెంకట మాట్లాడుతూ... మఖ్దూం మొహిఉద్దీన్ (19081969) ఒక ప్రముఖ ఉర్దూ విప్లవ కవి, స్వాతంత్ర్య సమరయోధుడు, కార్మిక నాయకుడు. హైదరాబాద్ సంస్థానంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ఒకరైన ఆయన, నిజాం నిరంకుశత్వానికి, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడారని, "షాయర్ఎఇంక్విలాబ్" (విప్లవ కవి)గా ప్రసిద్ధి చెందిన ఆయన సాహిత్య సేవకు, విప్లవ భావజాలానికి ప్రసిద్ధి అని, ఆయన ఫిబ్రవరి 4, 1908న తెలంగాణాలోని మెదక్ జిల్లా ఆందోల్ మండలంలో జన్మించారని, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎం.ఏ చదివి, 1934లో సిటీ కాలేజీలో ఉర్దూ ఉపన్యాసకుడిగా పనిచేశారు. నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా, తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించారని. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ)లో కీలక నేతగా వ్యవహరించారని, విప్లవాగ్నిని రగిలించిన కవిగా, ప్రజల హృదయాలలో నిలిచిపోయి, ఆగస్టు 25, 1969న మరణించారని తెలిపారు. ఈ కార్యక్రమములో అన్నం లక్ష్మీనారాయణ, రాజేశ్వర్ రావు, హుమాయున్, సోమయ్య, రత్నకుమారి, షాహీన్, యెల్లయ్య, లింగేష్, రహీం, రాము తదితరులు పాల్గొన్నారు.




# సాతీ భవానీ లను దర్శించుకున్న నాగసాదులు

**లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:**



సాతిభవాని మహా జాతరలో కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం శ్రీ రామ మందిరానీ దర్శించుకున్న నాగ సాధులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరుగుతున్న సాతిభవాని మహా జాతర తెలుసుకుని బుధవారం ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నుండి ప్రయాగ్రాజ్. వారణాసి కాశి మహా క్షేత్రం మఠం నుండి నలుగురు నాగసాధులు విచ్చేసి శ్రీ శ్రీ శ్రీ సాతిభవాని అమ్మవార్లకు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాతిభవాని అమ్మవార్లను ఒకే దగ్గర ప్రతిష్ఠించడం లోక కళ్యాణం కోసం నిర్వహిస్తున్న ఈ జాతర కు యావత్ హిందూ ప్రజలందరూ వచ్చి అమ్మవారి ఆశీస్సులను పొందాలని పిలుపునిచ్చారు. ఈనెల తొమ్మిదో తేదీ వరకు జరగనున్న సాతిభవాని మహా జాతరకు ప్రతి ఒక్కరు వచ్చి అమ్మవార్లను దర్శించుకోవాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో జేఏసీ వైస్ ఛైర్మన్ బానోతు వీరు నాయక్ గణేష్ మహారాజ్ జేసి ప్రధాన కార్యదర్శి కాన్సిరాం నాయక్. సురేష్ సాధు. రమేష్. శంకర్ సాదు. రాంపాల్ సాదు. రాందాస్. బాలు. నీలా. చంద్రకళ. కృష్ణ. భరత్. మురళీకృష్ణ. రమేష్. తదితరులు పాల్గొన్నారు.



# పాలిటెక్నిక్ లెక్చరర్స్ సమస్యలపై కీలక సమావేశం

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:**

హైదరాబాద్ లో పాలిటెక్నిక్ లెక్చరర్స్ సమస్యల పరిష్కారానికి టీఎస్పీఎల్ఏ అధ్యక్షులు గోళ్ళ ఉదయ్ భాస్కర్, జనరల్ సెక్రటరీ టి.నవీన్ కుమార్, వుమెన్ సెక్రటరీ వి.మమత, జాయింట్ సెక్రటరీ ఎం.లక్ష్మణ్ రావు, చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేన తో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ లను కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో ముఖ్యంగా లెక్చరర్స్ కు ఇంక్రిమెంట్స్ మంజూరు, రిటైర్మెంట్ వయస్సును 65 సంవత్సరాలకు పెంచడం, అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఈ అంశాలపై పూర్తి స్థాయిలో పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని చీఫ్ సెక్రటరీ, కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా టీఎస్పాల అసోసియేషన్ నాయకులు, రాష్ట్రంలో పాలిటెక్నిక్ ఎడ్యుకేషన్ను అభివృద్ధి పథంలో నడిపించి, మొదటి స్థానంలో నిలిపేందుకు అవసరమైన అన్ని చర్యలకు తాము పూర్తిస్థాయిలో ప్రయత్నం చేస్తామని, లెక్చరర్స్గా ఇది తమ బాధ్యత అని, ప్రభుత్వం తీసుకునే ప్రతి సానుకూల నిర్ణయానికి విశాల మనసుతో సహకరిస్తామని, టెక్నికల్ ఎడ్యుకేషన్ అభివృద్ధి కోసం తమ సేవలను నిరంతరం 100 శాతం అందిస్తామని లెక్చరర్స్ తరపున హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హర్షవర్ధన్ రెడ్డి, టీజీ టిజాక్ నాయకులు చంద్రశేఖర రావు పాల్గొన్నారు.



# నేల తల్లిని కాపాడలి....

## - బయో చార్ పై రైతులకు అవగాహన సదస్సు...

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

చంద్రుగొండ ప్రభాతవార్త :



నేల తల్లిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిది. నేల తల్లిని అగ్నితో కాల్చడం వలన భూముల్లో ఉన్న పోషకాలతో పాటు మినరల్ పూర్తిగా దెబ్బతిని పంటలకు బలము లేక రైతులు అప్పులు పాలు అవుతున్నారు ....ఈ క్రమంలోనే నేల తల్లిని కాపాడుకోవాలి అనే లక్ష్యంతో ఢిల్లీ సైంటిస్టులు రైతులకు తక్కువ ఖర్చుతో సేంద్రియ ఎరువులు సొంతగా తయారు చేసుకునే లా.... బయో చార్ నీతీసుకువచ్చారు జిల్లా కలెక్టర్ల ద్వారా రైతులకు బయో చార్ డెమో పద్ధతిని అవగాహన కార్యక్రమం లో భాగంగా గురువారం చంద్రుగొండ మండలంలో గానుగుపాడు గ్రామంలో ఎంపీడీవో అశోక్ ఆధ్వర్యంలో యువ రైతు కంచర్ల కృష్ణ ప్రసాద్ వ్యవసాయ క్షేత్రంలో గ్రాండ్ గా ఏర్పాటు చేసినారుఈ కార్యక్రమానికి 14 గ్రామపంచాయతీలలో ఉన్న సర్పంచులు మరియు గ్రామ కార్యదర్శులు తోపాటు రైతులు సంబంధిత అధికారులు సమావేశం అయినారు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హాజరైనాజిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్ ను గానుగపాడు గ్రామ సర్పంచ్ కుంజ వెంకటేశ్వర్లు (కె.వి.ఆర్ ) శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు అనంతరం రైతులకు అవగాహన సదస్సులో ఉన్న డ్రమ్ము ఆకారంలో ఉన్న ఐరన్ డ్రమ్ములో పత్తి కట్టెలను వేసి కాల్చి బొగ్గులు తయారు చేసి దానిలో ఆవు పేడ తో పాటు పశువుల మూత్రంతో కలిపి 20 నుండి 30 రోజులు నిల్వ ఉంచడంతో చక్కటి సేంద్రియ ఎరువులు తయారు అవుతుంది అని తెలిపారు అలా తయారు అయిన ఎరువులను పంట పొలాలకు వాడటం వలన రైతులకు మంచి దిగుబడి నిస్తుందన్నారు ఇది రైతులకి పెద్దగా ఖర్చులు కూడా రాకుండా ఉంటుంది రైతులకు ఉన్న సాగు భూమిని బట్టి రైతులు ఐరన్ డ్రమ్మును తయారు చేసుకుని పనికిరాని పత్తి కట్టతో నే బొగ్గులు తయారు ఎలా చేసుకోవాలో డెమో ద్వారా రైతులకు శిక్షణ ఇచ్చినారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ మండలంలోని ఈ గ్రామంలో పంటలు బాగా రైతులు పండిస్తారు అని విన్నాను అందుకే ఈ డెమోని ఈ గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ డెమోలో మండలములోనే గ్రామపంచాయతీ సర్పంచులతోపాటు కార్యదర్శులని సంబంధిత అధికారులతో పాటు రైతులని చేర్చి శిక్షణ ఇవ్వడం జరిగింది అన్నారు ఇట్లానే మండలంలో మిగిలిన రైతులకు కూడా బయోచారు వల్ల లాభాలు పొందాలా అధికారులు చూడాలని తెలిపారు రైతులకు కూడా వారికి ఉన్న భూములలో మూడు లేక నాలుగు భాగాలుగా విభజించి పంటలు మార్చి వేసుకోవడం వలన రైతులకు నష్టం రాకుండా అధిక లాభాలు పొందవచ్చు అన్నారు అవకాశం ఉన్నంతవరకు జమాయిల్ కి బదులు మునగ.వెదురు వేసుకోవడం వల్ల మూడేళ్ల తర్వాత మునగ ఆకులు తర్వాత కాయలు అమ్ముకునే అవకాశం ఉంటుంది వెదురు వల్ల కూడా అధిక లాభాలు వస్తాయన్నారు.అనవసరంగా పత్తి మిర్చి కట్టెలను భూమిపై కాల్చడం వల్ల అధిక ఉష్ణోగ్రతకుఆ భూములో కొన్ని నెలల వరకు పంటలు కూడా సరిగా పండవు కావున అదేదో బయో చార్ ద్వారా బొగ్గులను తయారుచేసి ఎరువుగా మార్చుకొని అదే ఎరువులను వాడటం వలన పంటలకు పెట్టుబడి తగ్గుతుంది రైతులకు ఎక్కువ లాభాలు పొందవచ్చు అన్నారు మండలంలో ఇదే తరహాలో అన్ని గ్రామ పంచాయతీలలో సంబంధిత అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తూ 70 మంది రైతులు చేత బయో చార్ వాడకంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించినారు అనంతరం అదే వ్యవసాయ భూమిలో .భూమి వాటముని బట్టిదిగువన చిన్న చిన్న గుంతలు తీయించడం ద్వారా వర్షపు నీరు గుంతలో చేరి గ్రౌండ్ వాటర్ పెరగటం వల్ల బోర్ బావుల్లో పుష్కలంగా నీరు ఉంటాయన్నారు ఈ కార్యక్రమంలోని జిల్లా అడిషనల్ కలెక్టర్ విద్యా చందన అడిషనల్ డిఆర్డిఓ రవి తాసిల్దార్ బి సంధ్యారాణి ఎంపీడీవో బయ్యారపు అశోక్ సొసైటీ మాజీ చైర్మన్ చెవుల చందర్రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ నాయక్ ఇంజన్ అప్పారావు వాసం శ్రీను దిలీప్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఫర్టిలైజర్ యాప్ ద్వారా విజయవంతంగా యూరియా పంపిణీ

### బుక్ చేసుకున్న 24 గంటల్లోనే రైతులకు యూరియా క్యూ లైన్ లో ఉండాల్సిన అవసరం లేదు అందుబాటులో యూరియా...

### సమయం ఆదా కామేపల్లి ఏవో తారా దేవి

కామేపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:

కామేపల్లి మండలంలో యూరియా పంపి ణీ ఫర్టిలైజర్ యాప్ ద్వారా విజయవం తంగా జరుగుతుందని ఏవో బి.తారా దేవి తెలిపారు.బుధవారం మండలంలో యూ రియా పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. రైతులకు యాప్ పై అవగాహన కల్పించి చైతన్య పరిచారు.అనంతరం ఆమె మా ట్లాడుతూ మండలంలో జనవరి 29వ, తేదీ నుండి యూరియా పంపిణి యాప్ ద్వారా జరుగుతుందన్నారు.రైతులు ఈ యాప్ ద్వారా అందుబాటులో ఉన్న యూ రియాను వారి పంట రకమును బట్టి,వా రికున్న విస్తీర్ణాన్ని బట్టి ఏ డీలర్ వద్ద అయినా, ఏ సొసైటీలో అయినా అందు



బాటులో ఉన్న యూరియాను బుక్ చేసు కోవచ్చని తెలిపారు.ఒకసారి బుక్ చేసుకు న్న తర్వాత 24 గంటల లోపు ఆ రైతు బుక్ చేసుకున్న డీలర్ దగ్గరికి వెళ్లి కొను గోలు చేయవచ్చని అన్నారు.ఏదైనా పరి స్థితులలో 24 గంటల లోపు యూరియా ను తీసుకోనట్లయితే ఆ యొక్క బుకింగ్ రద్దు అవుతుందని, మళ్లీ రైతులు బుక్ చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు.ఇం దులో పట్టాదారులు,పట్టా పుస్తకాలు లేని వారు, కౌలు రైతులు యూరియాను బుక్ చేసుకునే వెసులుబాటు ఉందని తెలి పారు.కౌలుదారులు అయితే వాళ్ళు ఎవరి దగ్గర అయితే కౌలుకు తీసుకున్నారో వారి పట్టాదారు పాస్ బుక్ నెంబరు ద్వారా బు క్ చేసుకోవచ్చని,అయితే ఆ పట్టాదారు ఓటీపీ చెప్పాల్సి ఉంటుందని అన్నారు. ఈ యాప్ ను రైతులకు అలవాటు చేయ టానికి,అవగాహన కల్పించడానికి ప్రతి ఔట్లెట్ దగ్గర సంబంధిత వ్యవసాయ వి స్తరణ అధికారి(ఏఈవో)రైతులకు సహా యం చేయడం జరుగుతుందని అన్నారు. రైతులందరూ ఈ యాప్ ను వినియోగిం చుకొని యూరియాను కొనుగోలు చేయవ చ్చని తెలిపారు.డీలర్లు,సహకార సంఘా ల వారు యాప్ లో మాత్రమే యూరియా అమ్మకాలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.రైతులు తమ యొక్క ఆండ్రాయిడ్ ఫోన్లో యాప్ ను ప్లే స్టోర్లో సులభంగా డౌన్లోడ్ చేసుకోవచ్చని,తద్వా రా రైతులు ఏ విధమైన ఆందోళన,శ్రమ లేకుండా తమ విలువైన సమయాన్ని ఆ దా చేసుకొని యూరియా కొనుగోలు చేయ డం జరిగిందని అన్నారు.యాప్ అందు బాటులోకి రావడం ద్వారా మండలంలో ఏ ప్రాంతంలో ఎంత యూరియా అందు బాటులో ఉందనే సమాచారం రైతులం దరికీ తెలియటం వల్ల రైతులు తమ ఇంటి వద్ద నుండే యూరియా ను బుక్ చేసుకొని 24 గంటల్లో కొనుగోలు చేస్తున్నా రన్నారు.యాప్ తో క్యూ లైన్ లలో నిలబ డే అవసరం లేదని,సమయం ఆదా అ వుతుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తు న్నారు.

# 6వ డివిజన్ నుంచి భూక్యా శంకర్ నాయక్ పోటీ

## - ఇందిరా కాలనీలో ప్రజల మద్దతుతో ముందుకు

పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 4ప్రభాతవార్త:



పాల్వంచ లోని ఇందిరా కాలనీ పరిధిలోని 6వ డివిజన్ నుంచి భూక్యా శంకర్ నాయక్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచారు.వృత్తిరీత్యా ఫారెస్ట్ ఆఫీసర్గా సేవలందించిన ఆయన,ప్రజాసేవ పట్ల ప్రత్యేకమైన నిబద్ధత కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందారు.భూక్యా శంకర్ నాయక్ జీవితం కష్టపడి ఎదిగిన ప్రస్థానానికి నిదర్శనంగా నిలుస్తుంది.మంచి మనసు,సహృదయ స్వభావం కలిగిన వ్యక్తిగా కాలనీ ప్రజల మధ్య ఆయనకు మంచి పేరు ఉంది.అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడం,సమస్యలను శాంతియుతంగా పరిష్కరించేందుకు ప్రయత్నించడం ఆయన ప్రత్యేకత.ఇందిరా కాలనీతో పాటు డివిజన్ అభివృద్ధి,మౌలిక వసతుల కల్పన,ప్రజల సమస్యలపై నేరుగా స్పందించే నాయకత్వాన్ని అందించడమే తన లక్ష్యమని భూక్యా శంకర్ నాయక్ ఈ సందర్భంగా తెలిపారు.ఆయన అభ్యర్థిత్వానికి కాలనీ ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది.

# కనుమరుగవుతున్న గ్రామీణ క్రీడలకు జీవం పోస్తున్న ప్రజా పాలన ప్రభుత్వం

### క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని ఉత్తేజాన్ని నింపిన సీఎం కప్ పోటీలు

### విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతులు ప్రధాన కార్యక్రమంలో

### రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి

కామేపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:



కనుమరుగవుతున్న గ్రామీణ క్రీడలకు సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా పాలన ప్రభుత్వం జీవం పోస్తుందని తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు.కామేపల్లి మండలం గోవింద్రాల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు రోజులపాటు నిర్వహించిన మండల స్థాయి సీఎం కప్ పోటీలలో విజేతలుగా నిలిచిన జట్లకు బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని బహుమతులను ప్రధానం చేశారు.పోటీలలో ప్రతిభ కనబరి చి బహుమతులు పొందిన క్రీడాకారుల ను అభినందించారు.మరింతగా రాణించిజిల్లా, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై ఆ పోటీల్లోనూ విజేతలుగా నిలిచి అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆకాంక్షిం చారు.విద్యార్థులు విద్యారంగం తో పాటు క్రీడారంగంలో రాణించాలని, క్రమశిక్షణతో మెలగాలని కోరారు.పోటీలలో గెలుపోట ములు సహజమని అన్నారు. సీఎం కప్ పోటీలు క్రీడాకారులు, క్రీడాభిమానులు, విద్యార్థులలో ఉత్సా హాన్ని, ఉత్తేజాన్ని నింపాయని అన్నారు.గ్రామీణ క్రీడాకారుల ను ప్రోత్స హించుటకు,వారి ప్రతిభను, నైపుణ్యమును ప్రదర్శించుటకు ఈ పోటీలు వేదికగా నిలిచాయని అన్నారు.ఈ బహుమతుల ప్రధానోత్స వ కార్యక్ర మంలో ఎంపీడీవో జి.రవీందర్, ఎంఈఓ జి.వెంకట్,గోవింద్రాల ఉపసర్పంచ్ ఆలోత్ తారా శివ, పొన్నెకల్లు సర్పంచ్ గుగులోత్ భూమిక, హెచ్ఎం లు లింగ నాయక్, జె. ప్రసాద్, పీఈటి ముజాహిద్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపా టి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, నల్లమోతు లక్ష్మ య్య,బొడ్డు లక్ష్మీనారాయ ణ,మంద కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో గృహిణి మృతి

## - అనాధగా మిగిలిన రెండేళ్ల చిన్నారి

**చంద్రుగొండ ప్రభాతవార్త:** చంద్రుగొండ మండలం సీతాయ్య గూడెం గ్రామంలో కుటుంబా కలహాల నేపథ్యంలో గృహిణి బలవత్ మరణం పొందడంతో అనాధగా మిగిలిన రెండేళ్ల చిన్నారి ఘటన గురువారం చోటుచేసుకుంది గ్రామస్తులు బంధువుల తెలిపిన వివరాల ప్రకారం చంద్రుగొండ మండలం సీతయ్య గూడెం గ్రామానికి చెందిన కొట్టే నాగలక్ష్మి 20 మృతి సంవత్సరాలు ఆదివారం పురుగుమందు తాగడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా నాలుగు రోజులు మృత్యుతో పోరాడి గురువారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచింది ఇకపోతే నాగలక్ష్మి కొత్తూరు గ్రామం సత్తుపల్లి మండలానికి చెందిన ఎస్కే అనీఫ్ అనే ముస్లిం వ్యక్తిని కులాంతర వివాహం చేసుకున్నది కొంతకాలం సాఫీగా జరిగిన సంసారంలో రెండు సంవత్సరాల పాప జన్మించగా ఈ నేపథ్యంలో అనీఫ్ భార్య నాగలక్ష్మి ని వదిలించుకునేందుకు ప్రతి చిన్న విషయానికి ఘర్షణ పడే వాడని ఆరోపణలు వినబడుచున్నాయి ఈ మధ్యకాలంలో తరసు భార్యాభర్తల మధ్య గొడవలు తీవ్ర స్థాయికి చేరడంతో పలుమార్లు చంద్రుగొండ తో పాటు సత్తుపల్లి పోలీస్ స్టేషన్లలో కూడా కేసులు నమోదు అయినట్లు సమాచారం ఆదివారం కంటే ముందు అత్తగారి ఇంటి వద్ద నాగలక్ష్మికి అలీఫ్ కి ఫీవర్ ఘర్షణ కాగా జీవితంపై విరక్తి చెందిన నాగలక్షి ్మ ఆదివారం కొత్త ఊరు నుండి పుట్టిల్లు అయిన సీతయ్య గూడెం తల్లి తండ్రుల ఇంటికి చేరుకున్న నాగలక్షి ్మ ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగులు మందు తాగిన నాగలక్షి ్మ గమనించిన కుటుంబ సభ్యులు కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందినట్లు తెలిపారు తల్లి నాగలక్ష్మి మృతి చెందడంతో పాపం రెండేళ్ల చిన్నారి అనాధగా మిగిలిపోయిన ఘటన అక్కడ ఉన్న అందరిని కంటతడి పెట్టిస్తున్నది....నాగలక్ష్మి మృతి పై పైన ఉదారించిన ఘటనకు భిన్నంగా తల్లి ఫిర్యాదుఫిర్యాదు చేసినట్లు తెలుస్తుంది స్థానిక పోలీసులు వివరాలు ఇలా ఉన్నాయి మృదురాలు తల్లి ఫిర్యాదులోతమ కూతురు కులాంతర వివాహం చేసుకోగా ఆరోగ్యానికి గురై కడుపునొప్పి తాళలేక పురుగుమందు తాగినట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు కేసు నమోదు చేసినట్లు తెలిపారు ఇదే విషయంపై మాత్రం గ్రామస్తులు చనిపోయిన నాగలక్ష్మి కి తీవ్ర అన్యాయం జరిగిందంటూ పలువురు ఆరోపిస్తున్నారు.




# ప్రచారంలో సింహంలా దూసుకుపోతున్న "కేకే"..

- కేకే వ్యూహాలకి కకావికలం అవుతున్న ప్రతిపక్షాలు
- సిపిఐ పార్టీ నుంచి కాంగ్రెస్ లోకి భారీ చేరికలు
- డివిజన్ మొత్తం కాంగ్రెస్ వైపు అడుగులు

కొత్తగూడెం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :



కొత్తగూడెం కార్పొరేషన్ 25వ డివిజన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కేకే శ్రీను వ్యూహాలకు ప్రతిపక్ష పార్టీలు కకలావికలం అవుతున్నాయి. నిన్నటి వరకు సిపిఐ తరఫున ప్రచారం నిర్వహించిన ముఖ్య నాయకులు నేడు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు సమక్షంలో చేరారు. సుమారు 100 నుంచి 150 మంది



సిపిఐ కి సంబంధించిన ఓట్ బ్యాంకు కాంగ్రెస్ లోకి మారటం కేకే వ్యూహ రచనలో భాగమని డివిజన్ ప్రజలు చెప్పుకుంటున్నారు. బుధవారం సిపిఐ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలతో కేకే శ్రీను విజయం నల్లేరు మీద నడికే అని తేటతెలమవుతుంది. బుధవారం జరిగిన ఈ హఠాత్ పరిణామంతో డివిజన్లో బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య పోటీ జరగనున్నట్టు అర్థమవుతుంది.. కేకే వ్యూహ రచనతో కంగుతిన్న అభ్యర్థులు కొంత కొంత అసహనానికి గురవుతున్నారని తెలుస్తుంది. కేకే శ్రీనివాస్ తనను గెలిపిస్తే నిజాయితీగా సేవలను అందిస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటారని వాగ్దానం చేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో కేకే శ్రీనుకు వస్తున్న అనూహ్యస్పందనను చూసి ప్రత్యర్థులు జంకుతున్నారని, ప్రచారంలో గర్జించే సింహంలా కేకే మరింత ముందుకు దూసుకుపోతున్నారని ప్రజలు చెప్పుకుంటున్నారు.

# ప్రచారంలో తిరుగులేని శక్తిగా "కూరపాటి"..

- ఇంటింటి ప్రచారంలో మరింత జనాదరణ...
- అభివృద్ధి కార్యక్రమాలే తమ గెలుపునకు పునాది..
- ముమ్మరంగా కూరపాటి సుధాకర్ రాజు ప్రచారం...

కొత్తగూడెం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:

సిపిఐ పార్టీ తరఫున బరిలో ఉన్న కూరపాటి సుధాకర్ రాజు ఇంటింటి ప్రచారంలో తెలుగు లేని శక్తిగా నిలుస్తున్నారు. బుధవారం 14వ డివిజన్ పరిధిలో ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ప్రచారం మరింత జోరుగా సాగుతోంది. తన భార్య విజయలక్ష్మి ౖ మున్సిపల్ కౌన్సిలర్ గా ఉన్న సమయంలో వార్డు అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని తాము చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రస్తుతం కార్పొరేషన్ ఎన్నికల్లో తన గెలుపునకు పునాది అని చెప్పారు. బుధవారం డివిజన్ పరిధిలోని రామవరం ఎస్సీబీ నగర్ లో ఆయన ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం చేశారు. వార్డు అభివృద్ధి కోసం తాము ఎంతో కృషి చేశామని, నిధులు సరిపడా లేకపోయినా తమ సొంత ఖర్చులతో అభివృద్ధి చేసి



చూపించమని వివరించారు. ఈసారి కార్పొరేషన్ ఎన్నికల బరిలో తాను పోటీ చేస్తున్నానని కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈసారి తాను బరిలో ఉన్నానని, తనకు అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తామని ప్రజలను కోరుకుంటున్నారు. అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని, ఎమ్మెల్యే అండదండలు పుష్కలంగా ఉన్నాయని, తనను ఆదరించాలని కోరారు.

# "ఆకాంక్ష" గెలుపుకోసం ఎమ్మెల్యే ప్రచారం...

- 11వ డివిజన్లో విస్తృత ప్రచారం... విశేష స్పందన...
- సామాజిక సేవలోనే తనకు తృప్తి అంటున్న "ఆకాంక్ష"
- ఎమ్మెల్యేకు బ్రహ్మరథం పట్టిన డివిజన్ ప్రజలు...

కొత్తగూడెం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:





మీకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు మరింత చేరువ కావాలంటే సిపిఐ అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే కూనమిని సాంబశివరావు అన్నారు 11వ డివిజన్ నుంచి సిపిఐ పార్టీ తరఫున బరిలో ఉన్న పడాల ఆకాంక్ష గెలుపు కోసం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు డివిజన్ ప్రజలందరూ ఎమ్మెల్యే కు బ్రహ్మరథం పట్టారు హారతి ఇచ్చి స్వాగతం పలికారు పోలీసులతో తమ డివిజన్లోకి ఆహ్వానించారు చిన్న వయసులోనే తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు సేవ చేయాలని దృకృథంతో బరిలో నిలిచిన పట్టభద్రుడాలని మీరంతా ఆశీర్వదించాలని కోరారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న 11 వ డివిజన్ అభ్యర్థిగా పడాల ఆకాంక్ష సిపిఐ పార్టీ బీఫామ్ అందించామని, పార్టీ గుర్తుతో బరిలో ఉన్న ఆమెను ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ఆకాంక్ష మాట్లాడుతూ... గ్రాడ్యుయేషన్ కంప్లీట్ చేసిన ఆకాంక్ష సివిల్స్ కి ప్రిపేర్ అవుతూ తన తండ్రి పిలుపుమేరకు రాజకీయ అరంగేట్రం చేశానని తెలిపారు. ఆ ప్రాంతంలో అనేక మందికి తన తండ్రి సహాయ సహకారాలు అందించారని అది తనకు స్ఫూర్తినిచ్చి రాజకీయాలకు వచ్చానని తెలిపారు. తన కుటుంబాన్ని నమ్మి స్థానిక శాసనసభ్యులు సాంబశివరావు టికెట్ కేటాయించడం సంతోషకరమని, అదేవిధంగా పార్టీ నమ్మకాన్ని నిలబెట్టుకొని సిపిఐ జెండాని 11వ డివిజన్లో ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. డివిజన్లో ఉన్న ప్రతి ఒక్కరూ సిపిఐ కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించవలసిందిగా ప్రార్థించారు.

# జనాదరణ పొందుతున్న మిరియాల అనూష

- కాంగ్రెస్ మద్దతుతో బరిలో ఉన్న పట్టభద్రురాలు...
- కొత్తగూడెం 13వ డివిజన్ నుంచి బరిలో

కొత్తగూడెం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:



తొలిసారిగా ఎన్నికల జరుగుతున్న పాల్వంచ సబ్ డివిజన్ పరిధిలోని 13వ డివిజన్ అభ్యర్థిగా బరిలో ఉన్న పట్టభద్రురాలు మిరియాల అనూషకు ఎన్నికల ప్రచారంలో భారీగా జనాదరణ లభిస్తుంది. కాంగ్రెస్ పార్టీ మద్దతుతో ఆయన మంత్రి ఆశీస్సులతో పార్టీ బీఫారం అందుకున్న ఆమె ఎన్నికల ప్రచారంలో మరింత ముందుకు దూసుకుపోతున్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రతి ఒక్కరిని కలుసుకొని తనకు ఓటు వేయాలని ఎన్నికల్లో యువతకు అవకాశం ఇస్తే ప్రజల సమస్యలన్ని తొలగుతాయని మరింత నూతన ఉత్సాహంతో పనిచేస్తామంటూ ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో 13 డివిజన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆమెకు కాంగ్రెస్ పార్టీ బీఫామ్ ఇచ్చింది. అతి చిన్న వయసులో రాజకీయాలపై ఆసక్తితో ఉన్న ఆమెకు పార్టీ గుర్తించి అవకాశాన్ని అందించింది. దింతో ఆమె విస్తృతంగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. విద్యావంతురాలైన అనూష తమ డివిజన్ కు వన్నె తెస్తుందని ప్రజలు ఆకాంక్షి స్తున్నారు.



# గెలుపు దిశగా దూసుకుపోతున్న "ఉప్పుశెట్టి"

- 6వ డివిజన్లో విస్తృతంగా ఇంటింటి ప్రచారం...
- టీడీపీ, ప్రజాసంఘాల మద్దతుతో బరిలో...



పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:

కార్పొరేషన్ ఎన్నికల్లో ఆరవ డివిజన్ కార్పొరేటర్ పదవికి పోటీ చేస్తున్న ఉప్పుశెట్టి రాహుల్ గెలుపు దిశగా దూసుకుపోతున్నారు. ఇంటింటికి తిరుగుతూ తనకు ఓట్లు వేసి ఆశీర్వదించాలని అభ్యర్థిస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో సిపిఐ పార్టీ తరఫున తాను పోరాటం చేస్తున్నారని తనకు అవకాశం కల్పించి గెలిపిస్తే మరింతగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 6వ డివిజన్ కార్పొరేటర్ పదవికి టీడీపీ, ప్రజాసంఘాల మద్దతుతో సీపీఐ అభ్యర్థిగా ఉప్పుశెట్టి రాహుల్ ఓటర్లను కలిసి ప్రచారం చేసారు. ప్రజా సేవా రంగంలో సుదీర్ఘ అనుభవం కలిగిన నేతగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. రాహుల్ తన రాజకీయ, సామాజిక సేవా ప్రయాణాన్ని ఏఐఎస్ఎఫ్ పాల్వంచ పట్టణ అధ్యక్షుడు, కార్యదర్శిగా ప్రారంభించిన ఆయన కొత్తగూడెం నియోజకవర్గ కార్యదర్శిగా, ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీపీఐ జిల్లా సమితి సభ్యుడిగా, సీపీఐ పాల్వంచ పట్టణ సహాయ కార్యదర్శిగా రెండు సార్లు పనిచేశారు. ప్రస్తుతం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా సేవలందిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న రాహుల్‌పై పలు కేసులు నమోదు కావడం ఆయన ఉద్యమ పట్ల నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది. విద్యార్థి నాయకుడిగా 15 సంవత్సరాల అనుభవంతో పాటు, పాల్వంచ మున్సిపల్ కౌన్సిలర్‌గా రెండు సార్లు ఎన్నికై ప్రజాసేవ చేశారు. ఇంతటి రాజకీయ చతురత ఉన్న రాహుల్ ను గెలిపించుకునేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# "వేముల" గెలుపు కోసం ఎంపీ వద్దిరాజు ప్రచారం...

- నిస్వార్థంగా సేవ చేయడమే అతని నైజం...
- ఇంటి పట్టాల పంపిణీలో తనకు తానే సాటి...
- కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రసాద్ బాబు ప్రచారం...





**కొత్తగూడెం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** ఎలాంటి గుర్తింపు కానీ ఎలాంటి ప్రయోజనం కానీ ఆశించకుండా నిస్వార్థంగా సేవ చేసే మంచి వ్యక్తి వేముల ప్రసాద్ బాబు అని టిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. టిఆర్ఎస్ తరఫున 25వ డివిజన్ నుంచి బరిలో ఉన్న ప్రసాద్ బాబు గెలుపు కోసం బుధవారం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొని ఓటర్లను కలుసుకున్నారు. కారు గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. నిస్వార్థంగా సేవ చేయడమే లక్ష్యంగా ఎవరికి ఏ హాని కలగకుండా ప్రతి ఒక్కరిని ప్రేమించే గొప్ప మనసున్న వ్యక్తి ప్రసాద్ బాబు అన్నాడు గత మున్సిపల్ వార్డు కౌన్సిలర్ గా పని చేసిన ఆయన ప్రజలకు ఇంటి పట్టాలు పంపిణీ చేయించడంలో తనకు తాను సాటిగా నిలిచారని అన్నారు. కార్పొరేషన్ ఎన్నికల బరిలో టిఆర్ఎస్ పార్టీ తరఫున 25వ డివిజన్ నుండి పోటీ చేస్తున్న ఆయన ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. అభివృద్ధి అంటేనే వేముల.. వేముల అంటేనే అభివృద్ధి అని రూపాయి ఆశించకుండా 25వ డివిజన్ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. డివిజన్ పరిధిలోని ఏ పవర్ హౌస్ బస్తి, సన్యాసిబస్తీ, బర్లిఫిట్లలో ఇంటింటా తిరిగి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అనంతరం ప్రసాద్ బాబు మాట్లాడుతూ... 76 జిఓ ద్వారా 200మందికి క్రమబద్ధీకరణ పట్టాలు అదించామని, 36మంది నిరుపేదలకు 75గజాల స్థలాలను ఇప్పించడం జరిగిందని, 20మందికి డబుల్ బెడ్రూం ఇప్పించామని, దళిత బంధువు ఒక్కొక్కరికి రూ.10లక్షల చొప్పున రెండు కుటుంబాలకు అందించామన్నారు. డివిజన్ లో ఇంటి నెంబర్లు లేక ఇబ్బందులు పడుతున్న 50 మందికి ఇంటినెంబర్లు ఇప్పించడం జరిగిందన్నారు. సిసిరోడ్లు, డ్రైనేజీలు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధిదీపాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నానన్నారు. ఈనెల 11న జరిగే కార్పోరేషన్ ఎన్నికల్లో కారుగుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలించాలని ఓటర్లను అభ్యర్థించారు.

# ఇంటింటి ప్రచారంలో శివరామకృష్ణ

- డివిజన్లో విద్యావేత్తకు విశేష స్పందన
- ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని





**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ 45వ డివిజన్ నుంచి పోటీ చేస్తున్న విద్యావేత్త మాగులూరి శివరామకృష్ణ ప్రసాద్ అలియాస్ గౌతమి కృష్ణ కు రెండో రోజు ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్నారు. విద్యావేత్తకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఈ సందర్భంగా జరిగిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొని మాట్లాడుతూ... మీ డివిజన్ అభివృద్ధి జరగాలంటే అది కేవలం సిపిఐ తోనే సాధ్యమని, స్థానికంగా ఉన్న మీ సమస్యలు మేము పరిష్కరిస్తానని చెప్పారు. సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని చెప్పారు. ఇంటింటికి తిరుగుతూ ఆయన ప్రచారం చేసారు. పాల్వంచలో గౌతమి స్కూల్ ద్వారా నిరుపేదలకు, మధ్యతరగతి విద్యార్థులకు తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్యను అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. సిపిఐ పార్టీ తరఫున 45 వ డివిజన్ నుంచి నామినేషన్ దాఖలు చేసిన ఆయన బుధవారం విస్తృతంగా ఇంటింటికి తిరుగుతూ కంకి కొడవలి గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# సేవకు ప్రతిరూపం.. ఈ "కాంపెల్లి"...

- కష్టాల్లో నేనున్నా... అంటూ భరోసా...
- కష్టానికి ఛాలెంజ్ చేస్తాడు నమ్మితే మాట కోసం ఎందాకైనా వస్తాడు
- ఎన్నికల బరిలో కాంపెల్లి సంధ్య...
- భార్య గెలుపుకోసం భర్త ప్రచారం...



ప్రజల్లో మంచి ఆదరణ ఉంది కష్టానికి ఛాలెంజ్ చేస్తూ తనను నమ్మితే ఇచ్చిన మాట కోసం ఎందాకైనా

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** ఎవరికైనా సరే కష్టం వచ్చిందని తెలిస్తే చాలు అందరికంటే ముందు నేనున్నా అని భరోసా కల్పించే మనస్తత్వం అతనిది.. సేవకు ప్రతిరూపంగా.. మంచితనానికి మారుపేరుగా కంపెల్లి కనకేశ పటేల్ కు వస్తాడు. ప్రస్తుతం కార్పొరేషన్ ఎన్నికల వారిలో టిఆర్ఎస్ పార్టీ తరఫున తన భార్య సంధ్య బరిలో ఉన్నారు. తన భార్య గెలుపు కోసం కనకేష్ పటేల్ ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. సేవా దృక్పథం కలిగి ప్రతి ఒక్కరికి మంచి చేసే నాయకుడికి ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తుంది. 8వ డివిజన్లో కాంపెల్లి సంధ్య గెలుపును ఎవరు ఆపలేరని ఆమె గెలుపు నల్లేరుపై నడకే అంటూ పలువురు చెప్తున్నారు.

## - సేవకు ప్రతిరూపం.. ఈ "కాంపెల్లి"...



కరోనా సమయంలో ఎందరో కాలం చేస్తే వారి అంత్యక్రియలు చేయడానికి కుటుంబ సభ్యులు బంధువులు దగ్గరకు రాని సమయంలో కేటీపీఎస్ స్మశాన వాటికలో వాళ్ళ అంత్యక్రియలు చేసిన మహోన్నతమైన వ్యక్తిగా పేరు పొందారు. నిరుపేదలు కాలం చేస్తే వారి ఇంటికి వెళ్లి దాన సంస్కారాలకు ఆర్థికంగా భరోసా ఇస్తూ వారి కుటుంబాలకు అండగా ఉంటున్న గొప్ప మనసున్న మనిషిగా నిలిచారు. ఎందరో నిరుపేదలు హాస్పిటల్స్ లో మృత్యువతో పోరాడుతూ ఉంటే అందరికి తన చేతనైన సాయం చేస్తున్నారు. తను ఆర్థిక సాయం చేస్తూ ఎందరో దగ్గర చేతులు చాచి వారి వద్ద నుండి తీసుకున్న ఆర్థిక సహాయం నైయా పైసతోసహా సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ ఎందరికో అప్పన్న హస్తం అందించిన దేవుడిగా పేరుపొందారు. మీరు అడిగి చూడండి మీ అవసరాన్ని గుర్తించి ముందుంటాడనే భరోసాను ప్రజలల్లో బలంగా నాటుకుపోయింది.

# కల్లూరు మున్సిపాలిటీ రాష్ట్రంలోని "నెంబర్ వన్గా" తీర్చిదిద్దుతా....

- మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే, ఐడీసీ చైర్మన్ ఆధ్వర్యంలో కల్లూరులో భారీ ర్యాలీ...
- బిఆర్ఎస్ నుంచి 100 కుటుంబాలు కాంగ్రెస్లో చేరిక...
- పార్టీ కార్యాలయంను ప్రారంభించిన మంత్రి...



**సత్తుపల్లి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో తొలిసారిగా ఏర్పడిన కల్లూరు మున్సిపాలిటీ నీ రాష్ట్రంలోనే అభివృద్ధిలో నెంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈనెల 11వ తేదీన జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికలు సందర్భంగా కల్లూరులో మంత్రి పొంగులేటి బుధవారం భారీ ర్యాలీతో ఎన్నికల రోడ్ షో ఎన్ఎస్పి నుండి ప్రధాన సెంటర్ లోని బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మంత్రి పొంగలేటి, ఎమ్మెల్యే, ఐడీసీ చైర్మన్, ప్రజలకు అభివాదం చేసుకుంటూ వాహనంపై రాగా, మహిళలు కోలాటం నృత్యాలు, నెత్తిపై బిందెలో పెట్టుకొని వినూత్న స్థాయిలో మహిళలు ర్యాలీలో పాల్గొనటం విశేషం. అనంతరం రోడ్ షోలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ తొలిసారిగా ఏర్పడ్డ ఈ మున్సిపాలిటీలో నూటికి నూరు శాతం వార్డులు గెలిపించి మున్సిపాలిటీ మీద కాంగ్రెస్ జెండాఎగరవేయాలని ప్రజలను కోరారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో చేయలేని అభివృద్ధి పనులు ఇందిరమ్మ పాలనలోకాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ రెండేళ్లలో ప్రతి నియోజకవర్గానికి నిరుపేదలకు 3,500 ఇల్లుచొప్పున, అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, సన్న బియ్యం, కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ పండు ఎన్నో పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దని మంత్రి పొంగిలేటి అన్నారు. ప్రజల కోసం పనిచేసే ఈ ప్రభుత్వాన్ని రేపు జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ఆశీర్వదించాలని మంత్రి పొంగులేటి ప్రజలను కోరారు. ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రెండేళ్ల కాలంలో సత్తుపల్లి నియోజకవర్గంలో కోట్లాది రూపాయల విలువైన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు మంజూరు అయ్యాయని, ప్రజల కోసం పనిచేసే ఈ ప్రభుత్వానికి మున్సిపాలిటీలోని 20 వార్డులను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర ఐడిసి చైర్మన్ మువ్వా విజయ బాబు, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు ప్రజలను కోరారు.

## - కాంగ్రెస్లో చేరిన 100 కుటుంబాలు....

కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కల్లూరు పట్టణం చెందిన ఉబ్బన ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో రాచపోలు రాజశేఖర్, వేముల చార్లెస్, వేమోనాని, తదితర వంద కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి రాష్ట్ర ఐడిసి చైర్మన్ మువ్వ విజయబాబు, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, దంపతుల ఆధ్వర్యంలో మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని కాంగ్రెస్ జెండాలు కప్పి సాదరంగా మంత్రి పొంగులేటి, ఐడీసీ చైర్మన్ మువ్వ, ఎమ్మెల్యే దంపతులు ఆహ్వానించారు. అదేవిధంగా మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా పట్టణంలో నూతనంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.

# ప్రజాదరణ పొందుతున్న "గణేష్"

- అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా
- 20వ డివిజన్ అభ్యర్థి మూడు గణేష్ విస్తుత ప్రచారం..

**కొత్తగూడెం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో కార్పొరేటర్ గా అవకాశం ఇస్తే వార్డును అభివృద్ధి చేసి చూపిస్తానని, ప్రజల నమ్మకాని ఒమ్ము చేయనని 20వ డివిజన్ సిపిఐ అభ్యర్థి మూడు గణేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం డివిజన్ పరిధిలోని లక్ష్మీదేవి పల్లి తండా, నిమ్మలగూడెం, కోమటిపల్లిలో పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సహకారంతో 21 డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బుక్య శ్రీనివాస్ ,కుర్ర లక్ష్మణ్, లావిడియా రవి, మోతిలాల్, భుఖ్య రమేష్ ,రాజేష్, జబ్బర్ ,మూడు ప్రశాంత్, లావుడియా జంపన్న తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- అందరూ  సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కలిగి ఉండాలి**

**- మణుగూరు డీఎస్పీ రవీంద్రా రెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి04:**

ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మణుగూరు డీఎస్పీ రవీంద్రా రెడ్డి అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా పీకేఓసీ 2 వ సైబర్ జాగృక్త దివస్ సందర్భంగా సింగరేణి కార్మికులకు సైబర్ నేరాలు,మోసాల పట్ల అవగాహన కల్పించారు.అనంతరం ఆయన మాట్లాడతూ సింగరేణిలో బెట్టింగులతో పాటు ఇటీవల సైబర్ క్రైమ్ లు ఎక్కువ కావడం వల్ల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ముఖ్యంగా వాట్సాప్ ల ద్వారా అధికంగా  వచ్చే లింకులు ఓపెన్ చేయడం వల్ల అనేక విధాలుగా ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. ఎటువంటి లింక్స్ వచ్చినా వాటిని ఓపెన్ చేయవద్దన్నారు. మీకు సంబంధం లేని వ్యక్తులు ఫోన్ చేసిన లిఫ్ట్ చేయవద్దని కోరారు. పిల్లలకు ఫోన్లు ఇచ్చేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. గేమ్స్ ఆడేటప్పుడు వచ్చే లింకులు ఓపెన్ చేస్తే సైబర్ నేరగాళ్లు మన జేబులు ఖాళీ చేస్తారన్నారు.అత్యాశ వల్ల కూడా చాలామంది అనేకమంది చదువుకున్న వాళ్ళు కూడా సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడుతున్నారని ఎట్టి పరిస్థితుల్లో కూడా మీరు ఎక్కువ డబ్బులు ఆశ చూపించే గ్రూపులతో జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడితే వెంటనే 1930 కి ఫోన్ చేసి సైబర్ పోలీసులకు సమాచారం ఇస్తే వెంటనే సైబర్ పోలీసులు చర్యలు తీసుకుంటారన్నారు.డిజిటల్ అరెస్టు అనేది ఎక్కడా లేదని.ఎవరైనా ఫోన్ చేసి కేసులు అయ్యాయని వారెంట్ ఇష్యు అయ్యిందని చెప్పినా కూడా ఎవరూ భయపడకండ అన్నారు.డిజిటల్ అరెస్టు అంతా మోసమన్నారు.తెలియని  నంబర్స్ నుండి ఫోన్లు వస్తే వెంటనే డిలీట్ చేయాలని తెలిపారు.మనకు తెలిసిన వ్యక్తి నంబర్ నుండి వాట్సాప్ నుండి ఒక ఫోన్ వస్తుందన్నారు. అమౌంట్ కావాలని వచ్చే వాటిని కూడా నమ్మొద్దని డీఎస్పీ తెలిపారు.పెట్టుబడులు పెట్టేటప్పుడు చాలా జాగ్రత్తలు



పాటించాలని..తెలియని వ్యక్తులు ఎవరైనా డబ్బులు ఇస్తాను, మా బంధువులకు,మిత్రులకు పంపమని చెబితే నమ్మవద్దన్నారు.ఈ రోజుల్లోతెలియని వ్యక్తులకు ఫోన్ చేసుకుని ఇస్తానని చెప్పినా కూడా నమ్మొద్దన్నారు.ఆన్లైన్లో పరిచయమయ్యే వారితో జాగ్రత్తగా ఉండాలని, అందరూ సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో  మణుగూరు ఏరియా జీయం దుర్గ రాంచందర్, సీఐ పాటి నాగబాబు, ఎస్వోటూ ఎం శ్రీనివాసచారి, డిజిఎం (పర్సనల్) ఎస్.రమేష్, ఎస్సై శ్రావణ్ కుమార్, సెక్యూరిటీ అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.






# బిటి రోడ్డుకు మరమ్మతులు

**అశ్వాపురం, ప్రభాతవార్త ఫిబ్రవరి 04:**



చింతిర్యాల గ్రామ పంచాయతీ లోని బి టి రోడ్డు ధ్వంసమై పెద్ద పెద్ద గోతులు ఏర్పడి నిత్యం గ్రామ ప్రజలు ప్రమాదాల బారిన పడుతుండటంతో చింతిర్యాల సర్పంచ్ ఎనిక ఉషారాణి ఇటీవల పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లగా వారు సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.ఈ మేరకు గ్రామపంచాయతీలో బీటి రోడ్డు మీద ఏర్పడ్డ గుంతలను వెట్ మిక్స్ తో నింపి మరమ్మత్తులు చేస్తున్నారు.సమస్య తీవ్రత దృష్ట్యా తక్షణమే నిధులను మంజూరు చేపించి సమస్యను పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చిన ఎమ్మెల్యేకు సర్పంచ్ ఉషారాణి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ యక్కటి పున్నారెడ్డి,మాజీ ఎంపీటీసీ ఎనిక రవి,పంచాయితీ రాజ్ ఏ ఇ చక్రధరాచారి సెక్రటరీ రమేష్ కురసం. పూర్ణచంద్రరావు,బొర్రా రమేష్ గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా న్యాయ దినోత్సవ వేడుకలు

**- మహనీయులకు నివాళులర్పించిన ఐఏఎస్**

**అశ్వాపురం,ప్రభాతవార్త, పిబ్రవరి 04:**



అశ్వాపురం మండలంలో తెలంగాణ న్యాయ దినోత్సవ వేడుకల ను ఘనంగా నిర్వహించారు.మండల తహశీల్దార్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ,భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్,మహాత్మా జ్యోతి బా పూలే చిత్రపటాలకు ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ పూలమాలలువేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పరిపాలనలో ప్రజలకు స్వేచ్ఛ,సమానత్వం హక్కులు ఉంటాయని,వారికి కావలసిన సమాచారం,వివరణ వంటివి కాలాలన్నా అధికారులు వారికి సరైన సమాచారం అందించి న్యాయం అందే విధంగా చూడాలని, ఇదే రాజ్యాంగం మనకు కల్పించిన ప్రధాన హక్కు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటి రాజేశ్వర రావు,కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**- మండల పరిషత్ కార్యాలయంలో**



సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ,బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు ఇంచార్జి ఎంపిడిఓ ముత్యాలరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం సమాజంలో అందరికీ సమాన హోదా,సమాన అవకాశాలు అనే ప్రాధమిక అంశాన్ని స్మరించుకుంటూ భారతదేశ అభివృద్ధి కొరకు కలసి కట్టుగా కృషి చేద్దామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో సూపరిండెంట్,యుడిసి పద్మావతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పూలే,అంబేద్కర్, సేవారత్న అవార్డుల దరఖాస్తులకు ఆహ్వానం

**- బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర కమిటీ సభ్యులు**

**గద్దల నాగేశ్వరరావు**

**అశ్వాపురం, ప్రభాతవార్త, పిబ్రవరి 04:**

అత్యంత ప్రతిష్టత్మాకమైన మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, ఎపిజె అబ్దుల్ కలాం,సేవా రత్న,సాహిత్య రత్న,ఉత్తమ సర్పంచ్, విద్యారత్న,ఉమెన్ లీడర్ షిప్ అవార్డుల స్వీకరణకు గాను, బహుజన సాహిత్య అకాడమి (బి ఎస్ ఏ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ వారు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నారని,బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర కమిటీ సభ్యులు గద్దల నాగేశ్వరరావు తెలిపారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఆంధ్రప్రదేశ్ రాష్టం తిరుపతిలో నిర్వహించే బహుజన సాహిత్య అకాడమి 18 వ నేషనల్ కాన్ఫరెన్స్ లో ఈ అవార్డులను అందజేస్తారని, మార్చి 15 వ తేదీన తిరుపతి లో నిర్వహించే ఈ కాన్ఫరెన్స్ కు దక్షి ణ భారతదేశం లోని



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్,కర్ణాటక, కేరళ, తమిళనాడు మరియు పుదుచ్చేరి రాష్ట్రాల నుండి సుమారుగా 600 మంది ముఖ్యులు, ప్రతినిధులు ఈ కాన్ఫరెన్స్ కు హాజరవుతారని తెలియజేసారు.ఒకరోజు పాటు నిర్వహించే ఈ కాన్ఫరెన్స్ లో దక్షిణ భారత దేశంలో ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం చర్చిస్తారని,అనంతరం అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు.ఈ అవార్డులకు ఎస్ సి,ఎస్ టి, బిసి,మైనారిటీలతో పాటుగా పూలే, అంబేద్కర్ సిద్ధాంత భావజాలంతో పనిచేసే అగ్రకులాల వారు కూడా ధరఖాస్తు చేయవచ్చునని,అదే విధంగా ప్రజా ఉద్యమ కారులు,సంఘ సేవకులు, కవులు,రచయితలు, స్వచ్ఛంద సంస్థల వారు ఈ ధరఖాస్తు కు అర్హులు అవుతారన్నారు.ఈ బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ ,అవార్డ్స్ సెలక్షన్ స్టేట్ కమిటీ మెంబెర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ గద్దల నాగేశ్వరరావు బాధ్యత నిర్వహిస్తున్నారు.పై అవార్డులకు దరఖాస్తు చేయదలిచిన వారు పూర్తి వివరాలకు 9701361193 ను సంప్రదించాలన్నారు.

# పట్టా భూముల పేరుతో అక్రమ ఇసుక తవ్వకాలు

**- అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి04:**



మణుగూరు మండలంలోని రామానుజవరం రెవెన్యూ పరిధిలో సాంబాయిగూడెం, చిక్కుడుగుంట ప్రాంతంలో పట్టా భూముల పేరుతో అక్రమ ఇసుక తవ్వకాలు పెద్ద ఎత్తున కొనసాగిస్తున్నారని బీ జేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు అన్నారు. ఆయన బుధవారం స్థానిక రైతులు, మండల బిజెపి నాయకులతో కలిసి మణుగూరు మండలం లోని సాంబాయిగూడెం, చిక్కుడు గుంట, రామానుజవరం గ్రామాల్లో పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఒకవైపు సంబంధిత పట్టా భూములు సేద్యం చేస్తుండగా మరోవైపు అదే సర్వే నెంబర్లు తో టీ జీ ఎం డీ సీ ద్వారా అక్రమంగా అనుమతులు పొంది గోదావరి మధ్యభాగంలో భారీ యంత్రాలతో ఇసుక తవ్వకాలు  జరపడం వలన లంక భూములు గోదావరి వరదలు వచ్చినప్పుడుపెద్ద ఎత్తున కోతకు గురవుతున్నాయని,  దీనివలన ఆ ప్రాంతంలో వ్యవసాయం చేసుకునే సన్నా చిన్న కారు రైతులు వ్యవసాయం చేసుకునే పరిస్థితి లేక ఉపాధి కోల్పోతున్నారని అన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి దీనికి ఎన్ ఓ సి ఇచ్చిన రెవెన్యూ అధికారులు, అనుమతులు ఇచ్చిన మైనింగ్ టీజీఎండిసి అధికారుల పైన రైజింగ్ కాంట్రాక్టర్ల ల పైన చట్టరీత్యా చర్య తీసుకోవాలని కోరారు.  ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పట్టా బిక్షపతి, జిల్లా నాయకులు కుంజా రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి మురళి మోహన్ రాజు, గణపారపు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో "అపరిచితుడి" మకాం

- సీసీ కెమెరాలు చూస్తే నిగ్గుతేలనున్న నిజాలు..
- వార్త కథనానికి అధికారుల స్పందన
- విచారణకు ఐటీడీఏ ఉన్నతాధికారుల ఆదేశం?
- విచారణ చేపట్టి నివేదికలు అందజేయనున్న ఏటిడిఓ?

ఇల్లందు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:

"వేలికి ఉంగరం అందం.. పాఠశాలకు క్రమశిక్షణే ప్రాణం." స్త్రీ రక్షణకు సంఘమే శ్రీరామ రక్ష అనుకుంటే.. ఆ రక్షణ వలయంలోనే అపశ్రుతి దొర్లుతుందనే అపవాదు లేకపోలేదు. కానీ ఆశ్రమ పాఠశాలలో నిబంధనలు గాలికొదిలేశారా? రక్షకులే భక్షకులుగా మారుతున్నారా అనేది స్పష్టత రావాల్సి ఉంది. ఇల్లందు బాలికల ఆశ్రమ పాఠశాల (ఓల్డ్ ) ఇప్పుడు చర్చనీయాంశంగా మారిందనే చెప్పొచ్చు. విద్యార్థినులకు రక్షణగా ఉండాల్సిన చోట వార్డెన్ భర్త రోజుల తరబడి మకాం వేయడం ఏమిటనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. వాస్తవానికి బాలికల ఆశ్రమ పాఠశాలలో నిబంధనల ప్రకారం పురుషుల ప్రవేశం లేదని సమాచారం. కానీ వాటిని తుంగలో తొక్కుతూ ఇష్టానుసారంగా, దర్జాగా వార్డెన్ భర్త రోజుల తరబడి హాస్టల్ లోనే ఉండటం ఏమిటని విద్యార్థినిల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

**- హాస్టల్‌లో సీసీ కెమెరాలను పరిశీలిస్తే**

**నిగ్గుతేలనున్న నిజాలు**

బాలికల ఆశ్రమ పాఠశాల (ఓల్డ్ ) లో గల సీసీ కెమెరాలు క్షుణ్ణంగా పరిశీలిస్తే గత నెల 30 నుండి ఫిబ్రవరి 2 ఉదయం వరకు హాస్టల్ లోనే వార్డెన్ భర్త ఉండడంతోపాటు, హాస్టల్ పరిసరాలలో సంచరించిన విషయాలు బహిర్గతం కానున్నాయి. ఆ దిశగా అధికారులు హాస్టల్ లోని సీసీ కెమెరాలు పరిశీలిస్తారా అనేది స్పష్టత రావాల్సి ఉంది.




ఉన్నతాధికారులు సైతం స్థానిక ఏటిడిఓ ను విచారణ నిర్వహించి నివేదికలు పంపించాలని సూచించినట్లు సమాచారం. హాస్టల్‌లోని విద్యార్థులను విచారించి వాటి నివేదికలను ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతుందని తెలుస్తుంది. అధికారులు అలా కాకుండా హాస్టల్ లోని సీసీ కెమెరాలు క్షుణ్ణంగా పరిశీలిస్తే సరిపోతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**- వార్త కథనానికి స్పందన**

గత కొన్ని రోజుల క్రితం బాలికల ఆశ్రమ పాఠశాల (ఓల్డ్ )లో వార్డెన్ భర్త హాస్టల్ లోనే మకాం వేస్తున్నట్లు వార్త దినపత్రికలో కథనం ప్రచురితం కావడం జరిగింది. ఈ కథనానికి ఐటీడీఏ ఉన్నతాధికారులు స్పందించి వార్డెన్ ను భద్రాచలానికి పిలిపించి విచారణ చేసినట్లు సమాచారం. అంతేకాకుండా ఏటీడీఓ హాస్టల్ కు వెళ్లి సమగ్రంగా విచారణ నిర్వహించి నివేదికలను పంపాలని సూచించినట్లు తెలుస్తుంది.

**- ఏటీడీఓ విచారణ నిష్పక్షపాతంగా జరిగేనా?**

హాస్టల్ లో వార్డెన్ భర్త వారంలో రెండు నుండి మూడు రోజులు తిష్ట వేస్తున్న విషయంలో ఐటీడీఏ ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలని ఏటీడీఓకు సూచించారు. కానీ ఏటీడీఓ విచారణ నిష్పక్షపాతంగా ఉంటుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏటిడిఓ స్థానిక బాలికల ఆశ్రమ పాఠశాల (ఓల్డ్ ) వార్డెన్ కు అనుకూలంగా వ్యవహరిస్తారా.. నిజాలను నిర్భయంగా నివేదికల రూపంలో అధికారులకు సమర్పిస్తారా అనేది వేచి చూడాల్సిందే.

# శబాష్... లక్ష్మీ జీ...

- ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ భార్య సమయస్ఫూర్తి
- ఏడో తరగతి విద్యార్థి సురక్షితం
- అభినందించిన ప్రముఖులు...

కొత్తగూడెం క్రైమ్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల పరిధిలో జరిగిన ఓ సంఘటనలో ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ ఎన్. కృష్ణారావు భార్య లక్ష్మి ్మ సమయస్ఫూర్తిగా వ్యవహరించడంతో హాస్టల్ నుంచి బయటకు వచ్చిన ఏడో తరగతి విద్యార్థి సురక్షి తంగా తల్లిదండ్రుల చెంతకు చేరుకున్నాడు. ఖమ్మం రూరల్ మండలం పోలిశెట్టిగూడెం గ్రామానికి చెందిన 12 ఏళ్ల బాలుడు, దమ్మపేట మండలం మందలపల్లిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లో ఏడో తరగతి చదువుతున్నాడు. హాస్టల్‌లో ఉండటం ఇష్టం లేక ఈనెల 1 న మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో ఎవరికీ చెప్పకుండా పాఠశాల నుంచి బయటకు వచ్చాడు. మందలపల్లి నుంచి పల్లె వెలుగు బస్సులో సత్తుపల్లి చేరుకున్న బాలుడు, అక్కడ నుంచి ఖమ్మం బస్సు ఎక్కాడు. అదే బస్సులో ప్రయాణిస్తున్న ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ కృష్ణారావు భార్య లక్ష్మి ్మ, ఒంటరిగా ఉన్న బాలుడిని గమనించి, ఆత్మీయంగా మాట్లాడి వివరాలు ఆరా తీశారు. బాలుడు హాస్టల్ నుంచి బయటకు వచ్చాడని గ్రహించిన ఆమె వెంటనే భర్త కృష్ణారావుకు సమాచారం అందించారు. ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ ఎన్. కృష్ణారావు వెంటనే ఈ విషయాన్ని ఇంటెలిజెన్స్ ఆర్ఓ రామోజీ రమేష్ దృష్టికి తీసుకెళ్లగా, వారి ఆదేశాల మేరకు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు అప్రమత్తమయ్యారు. బస్సు ఖమ్మం బస్టాండ్‌కు చేరుకున్న వెంటనే అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసుల సహకారంతో బాలుడిని గుర్తించి, తండ్రికి సురక్షి తంగా అప్పగించడం జరిగింది.



**- అభినందించిన ప్రముఖులు...**

ఈ సంఘటనలో ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ కృష్ణారావు, ఆయన భార్య లక్ష్మి ్మ చూపిన బాధ్యత, మానవీయత, సమయస్ఫూర్తిని గుర్తించిన ఇంటెలిజెన్స్ ఏడీజీ విజయ్‌కుమార్, ఐజీ కార్తికేయ, ఇతర సీనియర్ అధికారులు హైదరాబాద్‌లోని వారి కార్యాలయంలో దంపతులను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా రూ.10,000 నగదు క్యాష్ రివార్డ్ అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ అధికారులు మాట్లాడుతూ... ప్రతి ఉద్యోగి ఇలానే అప్రమత్తంగా, ప్రజల పట్ల బాధ్యతతో పని చేయాలని, చిన్న సమాచారమే పెద్ద ప్రమాదాన్ని నివారించగలదని పేర్కొన్నారు. ఇంటెలిజెన్స్ సిబ్బంది మాత్రమే కాకుండా, వారి కుటుంబ సభ్యుల సహకారం కూడా విభాగానికి గర్వకారణమని ప్రశంసించారు. ఈ సంఘటన ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని అధికారులు తెలిపారు.



## గుడిపాడులో ఉచిత పశువైద్య శిబిరం

పాల్వంచ మండలం,ఫిబ్రవరి 04,ప్రభాతవార్త:

పాల్వంచ మండలం లోని గుడిపాడు గ్రామంలోని మైత్రి సెంటర్‌లో బుధవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని మండల పశువైద్యాధికారి డాక్టర్ రమేష్ ప్రారంభించారు. శిబిరంలో పశువులకు ఆరోగ్య పరీక్షలు చేసి, అవసరమున్న రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేయబడ్డాయి. డాక్టర్ రమేష్ ఈ సందర్భంగా రైతులను సంబోధించి, పశువుల పోషణలో తగు జాగ్రత్తలు, ఆరోగ్య చర్యలు పాటించాలని సూచించారు. పశువుల ఆరోగ్యం వలన వ్యవసాయ ఉత్పాదకత పెరుగుతుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఏ



రాంజీలాల్, గోపాలమిత్ర సూపర్వైజర్ సాయి ప్రకాష్, మైత్రి సిబ్బంది అజ్గర్, రాము మొదలైన అధికారులు, సేవకులు పాల్గొన్నారు. ఈ ఉచిత శిబిరం స్థానిక రైతులకు, పశుపాలకులకు ఎంతో ఉపయోగపడింది.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## ఏజెన్సీలో చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



ఏజెన్సీలో ఉన్న 1/70 చట్టాలను కఠినంగా అమలు చేయాలని నేషనల్ సొసైటీ ఫర్ ట్రైబల్ వాయిస్ పౌండర్ తెల్లం నరేష్ బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు దుమ్ముగూడెం మండలంలోని ఎటువంటి అనుమతులు లేని అక్రమ కట్టడాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఏజెన్సీలో చట్టాలను ఉల్లంఘించిన వారిపై ఎల్ టి ఆర్ కేసులు నమోదు చేయాలన్నారు లేనిపక్షంలో ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## ద్విముఖ పోటీలో సిపిఐదే ఘన విజయం

- ఎర్ర జెండాతోనే సమస్యలకు పరిస్కారం
- సిపిఐ అభ్యర్థులకు ఘనవిజయాన్ని అందించండి
- అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కార్పొరేషన్ ఎన్నికల్లో పునరావృతం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా

కొత్తగూడెం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:



కొత్తగూడెం కార్పొరేషన్ జరుగుతున్న ద్విముఖ పోటీల్లో సిపిఐదే ఘనవిజయమని, ఎవరెన్ని ప్రలోభాలకు గురిచేసినా కొత్తగూడెం కార్పొరేషన్‌ఖిను సిపిఐకి అందించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని 57వ డివిజన్ సిపిఐ అభ్యర్థి సహేరా మహమ్మద్, 11వ డివిజన్ అభ్యర్థి పడాల ఆకాంక్ష, 12వ డివిజన్ అభ్యర్థి మంద నాగలక్ష్మి ్మ లను గెలిపించాలని కోరుతూ బుధవారం డివిజన్ల పరిధిలో ఇంటింటి ప్రచారం, బస్తి సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ న్యాయమైన డివిజన్ల సంఖ్యతో కలిసి పోటీకి సిపిఐ సిద్దపడినప్పటికి పొత్తుకు సుముఖత వ్యక్తం చేయకపోవడం సరైంది కాదన్నారు. ప్రజాసమస్యలపై స్పందించేది, వాటి పరిస్కారంకోసం కృషిచేసేది సిపిఐనేనాని, ఎర్ర జెండాను ఇక్కడి ప్రజలు అనాదిగా ఆదరిస్తున్నారన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ పోరాటాలు చేసే ఎర్రజెండా అభ్యర్థులను కౌన్సిల్‌కు పంపాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ప్రలోభాలకు లొంగకుండా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే సిపిఐని ఆదరించాలని కోరారు. కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి తమను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే కూనంనేని చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంద్వారా గెలుపును సులభతరం చేసుకోవాలని సిపిఐ అభ్యర్థులకు, నాయకులకు సూచించారు. ప్రచార కార్యక్రమంలో సిపిఐ నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, ఎండి యూసుఫ్, కిలారు ప్రసాద్, పడాల భవాని, నర్సింహా, మల్లేష్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో సోషల్ జస్టిస్ డే కార్యక్రమం

దమ్మపేట, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త): దమ్మపేట తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం సోషల్ జస్టిస్‌డే



కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కొప్పుల రామ్ రమేష్ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి సోషల్ జస్టిస్‌కు సంబంధించిన ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, మందలపల్లి సర్పంచ్ గుజ్జుల శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ చింతలపాటి మురళి తదితరులు పాల్గొన్నారు.

# చారుగుళ్ల లక్ష్మి శైలజను గెలిపించాలి

## !! ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త): మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అశ్వారావుపేటలో 17వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చారుగుళ్ల లక్ష్మీ శైలజని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే జారె వార్డులోని పలు కాలనీలు, ప్రధాన రహదారులు,



అంతర్గత వీధులు తిరుగుతూ స్థానిక ప్రజలను నేరుగా కలుసుకున్నారు. ప్రతి ఇంటి వద్ద ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకొచ్చాయని తెలిపారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. మున్సిపాలిటీ పరిధిలో తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, అంతర్గత రహదారులు, వీధి దీపాలు, పారిశుధ్య నిర్వహణ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. 17వ వార్డులో గతంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేసి, కొత్త పనులను కూడా చేపడతామని తెలిపారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త): అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా బుధవారం పలు



వార్డులలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ప్రచారంలో పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ 6వార్డు కౌన్సిలర్ అభ్యర్థిని చిక్కం మాధురి, 16వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిని సత్యవరపు ప్రసన్న లక్ష్మి విజయాన్ని కాంక్షిస్తూ చైర్ పర్సన్ అభ్యర్థిరాలు కాసాని నాగ శేష పద్మలతో కలిసి, శ్రేణులతో కలిసి గడప గడపకు ప్రచారం జరిపారు

# ఎన్నికల వ్యయ నిర్వహణలపై అవగాహన

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త):



రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా బుధవారం పోటీలో ఉన్న అభ్యర్థులకు పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక రైతు వేదికలో కమీషనర్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పోటీలో ఉన్న వారికి ఎన్నికల వ్యయ నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల జిల్లా అధికారి లావణ్య, ఎఇటలు ఎస్ రవి, ఎస్ వీరేష్‌బాబు, నోడల్ ఆఫీసర్ రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో నియోజకవర్గ స్థాయి సిఎం కప్ క్రీడా పోటీలు

దమ్మపేట, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త): సిఎం కప్ 2026 కార్యక్రమంలో భాగంగా దమ్మపేట మండలంలోని మందలపల్లి ట్రైబెల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో రెండు రోజుల పాటు నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు జరుగుతాయని మండల కమిటీ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 5,6 తేదీలలో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఎంపిక కాబడిన క్రీడా కారులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, చెస్, అథ్లెటిక్స్ క్రీడా పోటీలు జరుగుతాయని క్రీడాకారులు సకాలంలో హాజరు కావాలని కోరారు





# విద్యార్థులకు అల్పాహారం వితరణ

దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త): తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుక సందర్భంగా ఆయన అభిమానులు గండుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10 తరగతి విద్యార్థిని,



విద్యార్థులకు 22 రోజులపాటు అల్పాహార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలను గండుగులపల్లి లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో కేక్ కట్ చేసి విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందజేశారు. తుమ్మల యుగంధరకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తుమ్మల వారసుడిగా ఆయన అడుగుజాడల్లో నడవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు కొయ్యల అచ్యుతరావు, కె.వి సత్యనారాయణ, ఎర్ర వసంతం, మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, కాసాని నాగప్రసాద్, పైడి సాయి, గ్రామ పెద్దలు, తుమ్మల యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక బహిరంగ వేలం

దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త): అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న లారీలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అట్టి ఇసుక రవాణా చేసిన వాహనదారులు చలానా కట్టి విడిపించుకో నందున స్వాధీనం చేసుకున్న ఇసుకను వేలం పాట వేయడం జరుగుతుందని తాహసిల్దార్ రామ్ నరేష్ ప్రకటనలో పేర్కొన్నారు. తాహసిల్దార్ కార్యాలయంలో ఈనెల 5 తేదీన నిర్వహించే వేలంపాటలో గ్రామ ప్రజలు పాల్గొని ఇసుకను వేలంపాటలో దక్కించుకోవలసిందిగా కోరారు.

# తహశీల్దార్ కార్యాలయంలో సామాజిక న్యాయ దినోత్సవం

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త): అశ్వారావుపేట తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం సామాజిక న్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ రామకృష్ణ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి సోషల్ జస్టిస్‌కు సంబంధించిన ప్రతిజ్ఞ చేశారు. రాజ్యాంగం అందించిన అందరికి సమాన జాతిదా, సమాన అవకాశాలు అనే ప్రాథమిక అంశాన్ని వివరించారు. ఇదే క్రమంలో ఈ హక్కుల కోసం తమ జీవితాలను దారబోసిన మహనీయుల ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలన్నారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# పేటలో సిఎం కప్ బాట్మెంటన్ పోటీల ఎంపికలు

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త): సిఎం కప్ 2026 పోటీల్లో భాగంగా బుధవారం అశ్వారావుపేటలో బ్యాట్మెంటన్ విభాగంలో పోటీలు ఘనంగా జరిగాయి. బాట్మెంటన్ పోటీల ఎంపికలో అండర్ 15 సింగిల్స్ బాలురులో మొదటి స్థానంలో హాసన్న, రెండవ స్థానంలో బి లోకేష్ ఎంపికయ్యారు. డబుల్ అండర్ 15 విభాగంలో మొదటి స్థానంలో సాయి చరణ్, బి సంజయ్, రెండో స్థానంలో వి జస్వంత్, బి లోకేష్‌లు ఎంపికయ్యారు. అండర్ 19 విభాగంలో బాలురులో సింగిల్స్ లో కోసూరి మోనిష్ మొదటి స్థానం, రెండవ స్థానంలో నవీన్ నాగరాజ్ సత్యనారాయణ, అండర్ 19 డబుల్స్ విభాగంలో కోసూరి మోనీష్ వర్మ హాసన్న మొదటి స్థానం గా డి చందు ఎస్ జస్వంత్ అండర్ 15 మిక్స్ డబుల్స్ లో ఎం హాసన్న ఎండీ యాస్మిన్ ఎంపికయ్యారు. మొత్తం 90 జట్లు పాల్గొన్న ఈ సెలక్షన్స్ లో భాగంగా పోటీలను భద్రాద్రి బ్యాట్మెంటన్ అసోసియేషన్ ప్రతినిధులు వెంకీ, గిరి, దండు శ్రీనివాసరాజు పర్యవేక్షించారు.



# వైరా మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం..

**మాజీ మంత్రి పువ్వాడ..**

**బిఆర్ఎస్,సిపిఎం,సిపిఐ అభ్యర్థులను గెలిపించండి..**

**ఖమ్మం ఇంచార్జుల మరియు పోటీ చేసిన కౌన్సిలర్ అభ్యర్థులకు పలు సూచనలు చేసిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్..**

*వైరా టౌన్ ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ చైర్మన్ అభ్యర్థిని ప్రకటించి క్లారిటీతో పనిచేస్తున్నామని మిగతా పార్టీలు అంత ధైర్యం చేయలేకపోతున్నారు అని అన్నారు.ఓటర్లను కన్ఫ్యూజ్ చేయడానికి కొన్ని



వార్డులనందు చపాతీ రోలర్ గుర్తులతో కన్ఫ్యూజ్ చేస్తున్నారని అలాంటి ఎత్తు గడలను తిప్పి కొట్టాలని తెలిపారు.కాంగ్రెస్ 25నెలల కాలంలో ప్రజలను మోసం చేసి 6గ్యారంటీలను మంగళం పాడిందని వరి నాట్లకు నాట్లకు మధ్యలో రైతు బందు వేసిన కేసీఆర్ ఇప్పుడు ఓట్లకు ఓట్లకు మధ్యలో రైతు భరోసా వేస్తున్న రేవంత్ అని కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రజల్లోకి తీసుకెళ్లి బిఆర్ఎస్,సిపిఎం,సిపిఐ అభ్యర్థులను గెలుపునకు కృషి చేయాలని ఇంచార్జులను కోరారు.కాంగ్రెస్,బీజేపీ పార్టీల నుండి షేక్ పాషా,పల్లెపు రాము,మరికంటి శివ,గుగులోతు రాము తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చంద్రావతి,బానోతు మంజుల,లకావత్ గిరిబాబు,కృష్ణార్జునరావు,విశ్వేశ్వర్రావు,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్లు,టౌన్ అధ్యక్షుడు సురేష్,సిపిఎం కార్యదర్శి వీరభద్రం,సిపిఎం జిల్లా నాయకులు బొంతు రాంబాబు,కార్పొరేటర్లు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి లేని పాలన బిఆర్ఎస్ తోనే సాధ్యము

**వైరా మున్సిపాలిటీ కేసీఆర్ పాలల్లోనే అభివృద్ధిమాజీ ఎమ్మెల్యే బాణోత్ చంద్రవతి**

*వైరా టౌన్ ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డ్ లో సిపిఎం బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థిని కట్టా స్వరూప రాణి,కుటమి కౌన్సిలర్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షి స్తూ, వైరా మాజీ శాసనసభ్యురాలు బానోత్ చంద్రావతి బుధవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో కౌన్సిలర్ అభ్యర్థి కట్టా స్వరూపరాణి తో కలిసి భానోత్ చంద్రావతి ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగించారు. ఓటర్లను కలిసి కారు గుర్తుకు ఓటు వేసి కట్టా స్వరూప రాణి ని భారీ మెజార్టీతో గెలిపించాలని అదేవిధంగా కుటమి సభ్యులను కూడా ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా భాణోత్ చంద్రావతి మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ అభివృద్ధి కేవలం కేసీఆర్ పాలనలో జరిగిందని ఎన్నికలకు ముందు 20 కోట్ల రూపాయల నిధులను మున్సిపాలిటీ కేటాయించడం జరిగింది. అభివృద్ధి కేసీఆర్ పాలనలో జరిగింది తప్ప కాంగ్రెస్ పాలలో ఏమి జరగలేదని ఆమె అన్నారు. కేవలం మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేయడమే కాంగ్రెస్ ధ్యేమని, వైరా మున్సిపాలిటీ అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ తోనే అని ఆమె అన్నారు, కట్టా స్వరూప రాణి ని కూటమి కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపిస్తే వైరా మున్సిపాలిటీ అవినీతికి తావు లేకుండా స్వచ్ఛమైన పాలన కొనసాగిస్తారని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్, సిపిఎం కౌన్సిలర్ అభ్యర్థులతో పాటు బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జున రావు,పలువురు నాయకులు పాల్గొన్నారు.



# రేపల్లెవాడ గ్రామంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**రేపల్లెవాడ గ్రామపంచాయతీ సర్పంచ్ అజ్మీర సురేష్ నాయక్.**

*ఏన్కూరు,ఫిబ్రవరి 04, ప్రభాతవార్త :*

రేపల్లెవాడ గ్రామపంచాయతీ ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు గ్రామపంచాయతీ సర్పంచ్ అజ్మీర సురేష్ నాయక్ కష్టపడుతున్నారు మండల పరిధిలోని రేప ల్లెవాడ గ్రామంలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా



కొనసాగుతున్నాయి.నూ తనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచ్ అజ్మీర సురేష్ నాయక్ తమ గ్రామ పంచాయతీని ఆదర్శంగా తీర్చి దిద్దేందుకు చర్యలు ప్రారంభించారు. మొదటి విడతలో భాగంగా..గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తొ లగిస్తూ ముగురు కాల్వలను శుభ్ర ము చేస్తూ పారిశుద్ధ్య పనుల్లో నిమగ్నమ య్యారు.రేపల్లెవాడ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో పనులను వేగవంతంగా చేశారు.అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడానికి పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు.ముఖ్యంగా గ్రామపంచాయతీల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.

**ప్రస్తుతం చేపడుతున్న పనులు.**

కాలనీల్లోని మురికి కాల్వలలో..రోడ్లకు ఇరుపక్కల డ్రైనేజీలలో పేరుకుపోయి ఉన్న చెత్తాచెదారని పారిశుద్ధ్య సిబ్బంది మరియు కూలీలు శుభ్రపరిచారు.గ్రా మపంచాయతీలో ఎక్కడ సమస్యలు అక్కడే నిలిచిపోవడంతో దుర్భరంగా మారాయి.గ్రామపంచాయతీ సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టగానే గ్రామాలలో అనేక సమస్యలు వారికి స్వాగతం పలికినప్పటికీ అభివృద్ధే ధ్యేయంగా ముం దుకు సాగుతున్నారు.వీటితో పాటు గ్రామాల్లో మంచినీటి వ్యవస్థ అస్తవ్యస్థం గా ఉండగా ప్రతి ఇంటికి నల్లా నీరు అందించే విధంగా కొత్త పైపులైన్లు వేయిం చి వేసవి కాలంలో నీటి ఎద్దడి ఏర్పడకుండా ఉన్న నీటిని సద్వినియోగం చే సుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు.ప్రజల మధ్యన ఉంటూ గ్రామ అభివృ ద్ధి పనులు చేస్తున్న సర్పంచ్ అజ్మీర సురేష్ నాయక్ ను గ్రామస్తులు అభినం దిస్తున్నారు.

గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నా..

గ్రామపంచాయతీ సర్పంచ్ అజ్మీర సురేష్ నాయక్.

మురికి కాల్వల్లో పెరిగిన పిచ్చిమొక్కలను..పేరుకుపోయిన చెత్తా..చెదారాన్ని తొలగిస్తున్నాం.దోమలు..ఈగలు వృద్ధి చెందకుండా ఉండేందుకు బ్లీచింగ్ పౌ డర్ చల్లిస్తున్నాం..గ్రామాలలో లీకైన పైపులైనను సరిచేసి కలుషితం లేని స్వ చ్ఛమైన తాగునీటిని అందిస్తున్నాం.. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని ఆయన అన్నారు.

# క్యాన్సర్ పై అవగాహన పెంచుకోవాలి

*కారేపల్లి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త*

గ్రామీణ ప్రాంతాల్లో ఇటీవల చాప కింద నీరుల వ్యాపిస్తున్న క్యాన్సర్ ను గుర్తించే క్రమంలో ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూపర్వైజర్ విజయ కుమారి అన్నారు. మండల పరిధిలోని మాదారం గ్రామం నందుగల పల్లె దవాఖాన యందు క్యాన్సర్ పై వైద్య సిబ్బంది అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విజయ కుమారి మాట్లాడుతూగుట్కా మద్యపానం, దూమపానానికి దూరంగా ఉండి క్యాన్సర్ను తరిమికొట్టా లన్నారు. ప్రజలు ఆరోగ్య అలవాట్లు, ఆహారంపైన శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్యకరమైన అలవాట్లతో వివిధ రకాల వ్యాధులతోపాటు క్యాన్సర్ను కూడా దరిచేరకుండా జాగ్రత్త పడవచ్చన్నారు.నోటిక్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, గొంతు సర్వైకల్, గర్భాశయ క్యాన్సర్లు గుట్కా, దూమపానం, మద్యపానం సేవించడంవల్ల క్యాన్సర్కు దారి తీస్తాయన్నారు. క్యాన్సర్ నిరోధకానికి హెచ్పీవీ వ్యాక్సిన్ అందుబాటులో ఉందని, 16 నుంచి 60 ఏళ్ల గల ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది బి కళావతి జె పుష్ప ఆశ విజయ కుమారి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






# పేద ఎస్ ఎస్ సి విద్యార్థులకు శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ మిషన్ వరంబాగా చదవండి

**2.2 కోట్ల నగదు బహుమతులు గెలుపొందండి**

**ఎంఈఓ జి.వెంకట్**

*కామేపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాత వార్త:*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది ఎస్ ఎస్ సి చదువుతున్న విద్యార్థులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ మిషన్ ఆసరాగా నిలబడిందని బాగా చదివిన విద్యార్థులకు 2.2 కోట్ల నగదు బహుమతులు అందజేస్తుందని మండల విద్యాశాఖ అధికారి జి.వెంకట్,శ్రీరామ్ లైఫ్



ఇన్సూరెన్స్ మేనేజర్ వెంకటకృష్ణ వెల్లడించారు.బుధవారం కామేపల్లి మండలం కొమ్మినేపల్లి హైస్కూల్లో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మిషన్ తలపెట్టిన పదవ తరగతి చదువుకో ... అత్యధిక మార్కులు సాధించి నగదు బహుమతులు గెలుచుకునే కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి చదువుతున్న పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఇది వరం గా మారుతుందని వెల్లడించారు. పేద విద్యార్థుల్లో నిగూఢమైన సృజనాత్మకతను వెలికి తీయడానికి విద్యా రంగాన్ని ప్రోత్సహించడానికి శ్రీరామ్ కంపెనీ మంచి నిర్ణయం తీసుకుందని అన్నారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మిషన్ లో మన మండల విద్యార్థులు భాగస్వాములు అయి స్టేట్ ఫస్ట్, సెకండ్ గా నిలిచి మండలానికి మంచి పేరు రాష్ట్ర స్థాయిలో నిలబెట్టాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో పేద విద్యార్థులను విద్య రంగాన్ని ప్రోత్సహించడానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ గొప్ప ఆవిష్కరణ చేసిందని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం బ్రాంచ్ డెవలప్మెంట్ ఆఫీసర్ రాయల బిక్షమయ్య, ఇంచార్జ్ హెచ్ఎం రమ ప్రభ, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, జ్యోతి, కైలాసరావు, భవాని, కవిత, రంజాన్, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# నూతనకల్‌లో ఉచిత పశువైద్య శిబిరం ప్రారంభం

*తల్లాడ, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త*

మండల పరిధిలోని నూతనకల్ గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని సర్పంచ్ తేళ్ళపుట్ట శ్రీదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎండి. అనాస్ మాట్లాడుతూ పశువులకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గర్భకోశ వ్యాధులు ఉన్న పశువులకు సూడు కట్టని, ఎదకురాని పశువులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తెనాలి సత్యం, గోపాలమిత్రలు డి. వెంకటేశ్వర్లు, జి. రమేష్, ఆర్. లక్ష్మణరావు, సూపర్‌వైజర్ శివకృష్ణ, పశువైద్య సిబ్బంది, ఏడుకొండలు పాల్గొన్నారు.



## ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు సకాలంలో జమ ఖర్చులు అందించాలి...

- ఎన్నికల ప్రవర్తన నియమాలపై అవగాహన కల్పించిన కమిషనర్...

సత్తుపల్లి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :



ఈనెల 11వ తేదీన జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న వివిధ రాజకీయ పార్టీలకు చెందినవారు ఎన్నికల్లో ఖర్చు చేసిన వివరాలను వారికి అందించిన రిజిస్టర్లో నమోదు చేసి అధికారులకు చూపించాలని మున్సిపల్ కమిషనర్ కే నరసింహం అభ్యర్థులకు సూచించారు. సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ఖర్చులు సంబంధించిన నమోదు ప్రక్రియ నిబంధనల పైన బుధవారం కమిషనర్ నరసింహ అవగాహన కల్పించారు. ఎన్నికల నిబంధన ప్రకారం ప్రతి అభ్యర్థి




లక్ష రూపాయలు లోపే ఖర్చు చూపించాలని, ఎన్నికల ఫలితాలు వెలువడిన 45 రోజుల్లోనే ఫార్మేట్లో సంబంధిత అధికారులకు పొందుపరిచి చూపించాలని సూచించారు. అభ్యర్థి నామినేషన్ వేసిన దగ్గర నుంచి పోలింగ్ జరిగేంతవరకు చేసే ఖర్చులు బహిరంగ సభల, ప్రచార వాహనాలు, పోస్టర్లు బ్యానర్లు సోషల్ మీడియా ప్రకటనలు, టీ కాఫీ వంటి చిన్నపాటి ఖర్చులను కూడా రిజిస్టర్లో నమో చేయాలని కమిషనర్ నరసింహన్ అభ్యర్థులకు సూచించారు. స్వయంగా బ్యాంకు ఖాతాలు ఏర్పాటు చేసుకొని అట్టిఖాతాల నుంచి లావాదేవీలు చూపించాలి. అలాగే వారి బుక్లెట్లను మూడుసార్లు, ఈనెల 5, 6 ,7, తారీకులలో అభ్యర్థి లేదా వారి తరవు వ్యక్తి తప్పనిసరిగా హాజరై చూపించాలని కమిషనర్ నరసింహన్ కోరారు. ఎన్నికల జమా ఖర్చులు ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం పరిమితికి లోబడి ఖర్చు చేయాలని, లక్షకు మించి ఖర్చు చేసిన,నిబంధనల అతిక్రమించిన, మూడేళ్ల పాటు అభ్యర్థి పోటీ చేయకుండా అనర్హుడుగా ఎన్నికల కమిషన్ ప్రకటించవచ్చని, కమిషనర్ నరసింహం సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టి వో ,టి ఎస్ లు, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పలు గ్రామాలలో విద్యుత్ సమస్యలు పరిష్కరించిన విద్యుత్ శాఖ అధికారులు

**బోనకల్, ప్రభాతవార్త :** మండలంలోని పలు గ్రామాలలో ప్రస్తుతం ఉన్న ట్రాన్స్ఫారంపై అధికలోడు ఉన్నందువలన నిత్యం వస్తున్న హెచ్ తగ్గులను రూపుమాపే క్రమంలో భాగంగా. బోనకల్, రావినూతల, జానకిపురం, నారాయణపురం, చిన్నబీరవల్లి. గ్రామాలలో నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు సూపరిటెండెంట్ ఇంజనీరింగ్ ఈ.శ్రీనివాస చారి ప్రారంభించారు దీనితో రాబోయే కాలంలో ఆ ప్రాంత వాసులకు నాణ్యమైన విద్యుత్ అందించే అవకాశం ఏర్పడినది. ఈ కార్యక్రమంలో. డివిజనల్ ఇంజనీర్. బండి.శ్రీనివాసరావు. ఏడిఈ. ఆనంద్ కుమార్. ఏఈ టి.మనోహర్,



లైన్ఇన్స్పెక్టర్లు నరసింహారెడ్డి , సీతయ్య, లైన్మాన్ మల్లికార్జున్ , అసిస్టెంట్ లైన్మెన్ రాజేష్.అన్ మ్యాన్డ్ తిరుపతిరావు. సర్పంచ్ లు బానోత్.జ్యోతి,కొండా. భూక్యా భద్రు నాయక్,కర్లకుంట. సులోచన,దావీదు, చంద్ర.సరిత శ్రీనివాసరావు. కొంగల. శ్రీనివాసరావు ఉప సర్పంచులు,వార్డ్ మెంబర్లు, తోపాటు అ ప్రాంత కాలనీవాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యతో గురుకులాలకు పెరుగుతున్న ప్రజాదరణ

- టెన్త్, ఇంటర్‌లో నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యం
- అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
- వెంకటాపురంలో సోలార్ ప్రాజెక్టు పరిశీలన
- ఎర్రుపాలెం మండలంలో పర్యటన సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఎర్రుపాలెం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :



ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో మెరుగైన విద్య ప్రమాణాలు ఉండడంతో ఆదరణ పెరిగిందని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. బుధవారం ఆయన ఎర్రుపాలెం మండలంలో పర్యటించారు. తొలుతతెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో నిర్వహించిన సోషల్ జస్టిస్ డే వేడుకలలో పాల్గొన్న ఆయనముందుగా డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, విద్యార్థినిలతో కలిసి కలెక్టర్ సామాజిక ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా పటిష్టమైన చర్యలు చేపడుతున్నదన్నారు.గురుకులాల్లో చదివే పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు డైట్ చార్జీలను 40 శాతం పెంచడం జరిగిందని, పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్య అందించడం కోసం సమీకృత



గురుకులాల నిర్మాణం చేపట్టిందని అన్నారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వ విద్యను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థాయికి చేరాలని తద్వారా తల్లిదండ్రుల ఆశలను ఆకాంక్షలను నెరవేర్చాలని అన్నారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులు టెన్త్ ఇంటర్లలో నూరు శాతం ఫలితాలను సాధించేలా అధ్యాపకులు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన కోరారు. కుల వివక్ష లేని సమాజంగా తెలంగాణలో నిర్మించే దిశగా ప్రభుత్వం సామాజిక ఆర్థిక సర్వేను విజయవంతంగా నిర్వహించిందన్నారు, కుల, మత విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. చదువు, క్రీడలు, మనం చేసే పనిలో పిల్లలు తమ ఎనర్జీని నూరు శాతం అందించాలని అన్నారు. విజయం వెంటనే రాదని, అనేక ఓటములు, అడ్డంకులను అధిగమిస్తేనే మంచి విజయం సాధ్యం అవుతుందని అన్నారు. అనంతరం ఆయన వెంకటాపురం గ్రామంలో సోలార్ ప్రాజెక్టు పనులను ఆయన పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల సమీక్ష సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ మండలంలో చేపడుతున్న ప్రగతి పనులపై నివేదికలను అడిగి తెలుసుకున్నారు. పూర్తి కావలసిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని శాఖల ఉన్నతాధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. మండలంలో ఏదవ నీటి వనరుల గణాంకాలు రెండవ జలాశయాల నిర్వహణ పై నిరక్ష్యం వహించిన గ్రామపంచాయతీ కార్యదర్శులు వాటిని సత్వరమే పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎర్రుపాలెం ఎమ్మార్వో, ఉషా శారద ,ఎంపిడివో బి. సురేందర్, ఏపిఎంహరినారాయణ, సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి , మార్కెట్ యార్డ్ చైర్మన్ బండారు నరసింహారావు , మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వావ రామకృష్ణ , ఐలూరు, వెంకటేశ్వర్ రెడ్డి పంబి సాంబశివరావు తో పాటు పలువురు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# సత్తుపల్లి వార్త

## అభివృద్ధి చూసి ఓటేయండి...

- బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి...
- విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర...



సత్తుపల్లి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :

సత్తుపల్లి మున్సిపాలిటీనీ బిఆర్ఎస్ ప్రభుత్వంలో 100 కోట్ల రూపాయలు వెచ్చించి సత్తుపల్లి రూపు రేఖలు మార్చామని ఈ అభివృద్ధిని చూసి ఈనెల 11న జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను మెజార్టీ ఓట్లతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సత్తుపల్లి క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సండ్ర మాట్లాడుతూ పై విధంగా అన్నారు. సత్తుపల్లి మున్సిపాలిటీలో 23 వార్డులకు గాను సిపిఎం బిఆర్ఎస్ పార్టీల పొత్తులతో మున్సిపల్ ఎన్నికల్లో రంగంలోకి దిగామని ఆయన అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో మంత్రి కేటీఆర్ సహాయ సహకారాలతో సత్తుపల్లి మున్సిపాలిటీ లో 100 కోట్ల రూపాయలు వెచ్చించి రాష్ట్రంలోనే అభివృద్ధిలో మున్సిపాలిటీని ఓ రోల్ మోడల్ గా తీర్చిదిద్దామని సండ్ర అన్నారు. మినీ అసెంబ్లీని తలపించే విధంగానూతనంగా మున్సిపల్ కార్యాలయాన్ని నిర్మించామని, కార్యాలయ ఆవరణలో అశోక చక్రం, 100 అడుగుల జాతీయ జెండా, దాతల సహాయంతో మహాత్మా గాంధీ విగ్రహం ఏర్పాటు చేశామని, అలాగే సెంట్రల్ లైటింగ్, 34 కోట్ల రూపాయలతో వంద పడకల హాస్పిటల్ నిర్మించామని, ఇంకా శిథిలావస్థలో ఉన్న హాస్పిటల్లోనే కొనసాగటం, దీన్ని ప్రారంభించకపోవడం కాంగ్రెస్ అసమర్థత అని సండ్ర వెంకట వీరయ్య ఆరోపించారు. జాతీయ మహనీయులైన రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ విగ్రహం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్ టి రామారావు విగ్రహం బిఆర్ఎస్ పాలనలోనే నిర్మించామని, నర్సింగ్ కాలేజీ నాడుమంజూరిచేయించామని, సండ్రవివరించారు. అదేవిధంగా సత్తుపల్లి పట్టణ నడిబొడ్డున రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి వైట్ హౌస్ ని తలపించే విధంగా నిరుద్యోగులకు యువతీ యువకులకు ఉపయోగపడే విధంగా దాదాపు కోటి రూపాయల అంచనా వ్యయంతో లైబ్రరీని ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య గుర్తు చేశారు. ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు బిఆర్ఎస్ పాలనలోచేశామని , తమ ప్రభుత్వంలో మంజూరైన పథకాలనే కొనసాగించకుండా నిధులు నిలుపుదల చేసి పనులు కొనసాగించకుండా చేస్తున్నారని, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఏ ప్రభుత్వం ఉన్నా ప్రజల కోసం చేయాలని ఈ సందర్భంగా సండ్ర సూచించారు. తమ పాలనలో పైన తెలిపిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలు ముంగిట కనబడుతున్నాయని, ఈ రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ఏమి చేశారో మీ అభివృద్ధి పనులుచూపించాలని, కాంగ్రెస్ పాలకులకు సండ్ర సవాల్ విసిరారు. సత్తుపల్లి మున్సిపల్ ప్రజలు ఈనెల 11న జరిగే ఎన్నికల్లో సిపిఎం బిఆర్ఎస్ మద్దతుతో పోటీ చేస్తున్న 23 వార్డులలో అభ్యర్థులను గెలిపించి అభివృద్ధిని ఆశీర్వదించాలని ఓటర్లను సండ్ర వెంకటవీరయ్య ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో డిసిసిబి మాజీ చైర్మన్ మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి కూరాకుల నాగభూషణం, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు కొత్తూరు ఉమామహేశ్వర రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఎస్ హరి కృష్ణారెడ్డి, ఆ పార్టీ నాయకులు వల్లభనేని పవన్, మల్లూరి అంకమ్మ రాజ్, అమరవారపు కృష్ణారావు, తదితరులతోపాటు, సిపిఎం నాయకులు సత్యనారాయణ, మాచర్ల భారతి, పాండు రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులో ప్రయాణికుడి రూ.20 వేల నగదు మాయం...!

**పోలీస్ స్టేషన్ వద్ద ప్రయాణికులను తనిఖీ చేస్తున్న పోలీసులు**

*నేలకొండపల్లి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:*

కోదాడ నుంచి ఖమ్మం ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఒక ప్రయాణికుడికి సంబంధించిరూ. 20వేలు నగదు మాయమైంది. ఈ విషయమై సదరు ప్రయాణికుడు చేసిన ఫిర్యాదు మేరకు బుధవారం నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ వద్ద ఆర్టీసీ బస్సును పోలీసులు ఆపి తనిఖీలు నిర్వహించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. సూర్యాపేట జిల్లా, మునగాల మండలం లోని తాడ్వాయి గ్రామానికి చెందిన వి.సైదులు అనే వ్యక్తి బుధవారం ఖమ్మం లోని హస్పిటల్ వైద్య పరీక్షల కోసం వెళ్లేందుకు కోదాడ నుంచి బమ్మంకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు ఎక్కారు. ఆతను వద్ద రూ.20 వేల నగదు ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని పైనంపల్లి గ్రామంకు ఆర్టీసీ బస్సు రాగానే సదరు ప్రయాణికుడు జేబులో డబ్బులను చూసుకున్నాడు. కానీ జేబులో డబ్బులు కనిపించలేదు. విషయంను కండక్టర్ కు చెప్పటంతో బస్సు ను నేరుగా నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ వద్దకు తీసుకొచ్చారు. స్థానిక పోలీసులు విషయంను తెలుసుకుని ప్రతీ ప్రయాణికుడిని క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. బస్సు అంతా గాలించారు. కానీ డబ్బులు మాత్రం దొరకలేదు. దీంతో బాధితుడు బోరున విలపించారు. కోదాడ బస్సు ఎక్కినందున్న అక్కడే చోరీ ఏమైనా జరిగిందా లేక జేబులో నుండి పర్స్ పడిపోయిందా అనే విషయంను కోదాడ బస్ డిపో లో సీసీ కెమేరాల ను పరిశీలించి అక్కడే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని స్థానిక పోలీసులు సూచించటంతో బాధితుడు కోదాడ లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు.



# విద్యార్థుల వైకల్యాల గుర్తింపును శరవేగంగా పూర్తి చేయాలి

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులలో ఉన్న వైకల్యాల గుర్తింపు ప్రక్రియను శరవేగంగా పూర్తి చేయాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి లోని మండల విద్యా వనరుల కేంద్రం నందు స్పెషల్ ఎడ్యుకేటర్స్ తో ప్రత్యేక సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ బి.చలపతిరావు మాట్లాడుతూ ప్రతీ పాఠశాల లో విద్యార్థులకు తప్పకుండా పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. వారిలో ఉన్న లోపంను గుర్తించి ఆన్లైన్ చేయాలని చెప్పారు. మొత్తం 21 రకాల వైకల్యాలు ఉన్నట్లు తెలిపారు. విద్యార్థి లోపం ను గుర్తించిన తరువాత ప్రభుత్వం వారికి అవసరమైన యంత్రాలు, పరికరాలు, నిధులు మంజూరు కానున్నట్లు చెప్పారు. జాతీయ విద్యా పరిరక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే సర్వే ను ఉపాధ్యాయులు బాధ్యతగా తీసుకోవాలని చెప్పారు. తొలుత ఆయా



పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల లోపాలను గుర్తించాలని ఆతరువాత స్పెష ల్ ఎడ్యుకేటర్స్ రెండో విడత లో సర్వే చేసి నిర్ధారిస్తారని పేర్కొన్నారు. మండలం లోని రాజేశ్వరపురం, చెరువుమాధారం, నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నేలకొండపల్లి బాలికల ఉన్నత పాఠశాల లను నాలుగు క్లస్టర్స్ గా విభజించినట్లు చెప్పారు. మండలం లోని ప్రాథమిక పాఠశాలలు 40, ప్రాథమికొన్నత పాఠశాలలు 5, ఉన్నత పాఠశాలలు 13 లలో సర్వే ను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. సర్వే గుర్తింపు లో నిరక్ష ్యల్లం చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో శ్రీనివాసరావు, కృష్ణారావు, నరేష్, సాంబశివరావు లు ఉన్నారు.

# చర్చనీయాంశంగా హస్నాబాద్ సామాజిక తనిఖీ

**గ్రామసభలో అవకతవకల వార్త కథనం.!పై అధికారుల పర్యవేక్షణ లోపంతో ఏడు వేల మొక్కలు మాయం!?**

**పంచాయతీ కార్యదర్శుల సమన్వాయ లోపంతో లక్షల రూపాయల ప్రజా ధనం వృథా!**

**నిరక్ష్యంగా వ్యవహరించిన ఫీల్డ్ అసిస్టెంట్, చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్.**

*తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 04 (ప్రభాత వార్త)*

తిరుమలాయపాలెం మండలంలోని హస్నాబాద్ గ్రామంలో మంగళవారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ గ్రామసభ నిర్వహించారు.2024 25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో చేపట్టిన పలు రకాల పనుల్లో లక్షల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అవడంతో పాటు కొన్ని అవకతవకలు కూడా జరిగాయని అధికారులు వెల్లడించారు. అయితే హస్నాబాద్ సామాజిక తనిఖీ గ్రామసభలో అవకతవకల అనే "వార్త కథనం" గురువారం ప్రచురితం కాగా ఆ కథనం మండలంలో చర్చనీయాంశంగా మారింది. పంచాయతీ కార్యదర్శుల సమన్వాయ లోపంతో లక్షల రూపాయల ప్రజాధనం వృధా అయినట్టు అధికారులు అధికారులు గుర్తించారు. ఫీల్డ్ అసిస్టెంట్ నిరక్ష ్యల్లతో పై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సుమారు 7వేల మొక్కలు కనపడకుండా పోయాయి. మాయమైన మొక్కల గురించి ప్రస్తుత విధులు నిర్వహిస్తున్న కార్యదర్శి కానీ ఇంతకుముందు విధల్లో ఉన్న కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్ కానీ నోరు విప్పకపోవడంపై గ్రామస్తులు అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అంతే కాకుండ నర్సరీ నిర్వహణ,మొక్కల పెంపకం,చెరువు మట్టి తోలకం,రోడ్డుకి ఇరువైపులా మొక్కలు నాటడం వంటి పనుల కోసం ఉపాధి హామీ పథకం ద్వారా ఖర్చు చేసిన ప్రజాధనం వృథా అయినట్లు తేటతెల్లమైంది. నర్సరీలో పెంచిన సుమారు 7 వేల మొక్కలకు ఒక్క మొక్క కూడా నర్సరీలో లేకపోగా,లేని మొక్కలకు పేమెంట్ సైతం చేసినట్లు తేల్చారు.కూలీల సంతకాలు లేకుండా పేమెంట్ చేయడం,పని చేయకుండా సంతకాలు చేసి పేమెంట్ చేయడం వంటి అక్రమాలను రిసోర్స్ పర్సన్ లు గుర్తించారు. అంతేకాకుండా సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి ఇద్దరు మధ్యన సమన్వాయ లోపంతో వాల్కవర్గానికి కొన్ని విభేదాలు కూడా వస్తున్నట్టు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.









# విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచండి.

**ప్రతి విద్యార్థి చదివేలా ప్రోత్సహించండి**

**జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పెసర ప్రభాకర్ రెడ్డి**

*తిరుమలాయపాలెం, జనవరి 04(ప్రభాత వార్త)*

అకాడమిక్ విజిట్ లో భాగంగా తిరుమలాయపాలెం మండలంలోనీ వివిధ పాఠశాలలను జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పెసర ప్రభాకర్ సందర్శించారు. మొదట బచ్చోడు ఉన్నత పాఠశాల,!!బచ్చోడు ప్రాథమిక పాఠశాల జూపెడ ప్రాథమిక పాఠశాల, పైనంపల్లి ఉన్నత పాఠశాల,



పైనంపల్లి ప్రాథమిక పాఠశాల,కాకరవాయి ఉన్నత పాఠశాల, కాకరవాయి ప్రాథమిక పాఠశాల,సోలిపురం ప్రాథమికోన్నత పాఠశాల మరియు మంగ్యా తండా ప్రాథమిక పాఠశాలలను సందర్శించడం జరిగింది. దీనిలో భాగంగా ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న ఈసీర్ ఎవరీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని మరియు ఈనెల లో జరగబోవు ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ!!!ఎఫ్ ఎల్ ఎస్ కి సంబంధించిన అంశాలను మరియు ఫౌండేషనల్ లీడర్స్ మరియు న్యూమరసి అంశాలను పరిశీలించడం జరిగింది. ఉన్నత పాఠశాలలలో లర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం విద్యార్థులలోని అభ్యసన సామర్థ్యాలను పరిశీలించడం, తరగతి గది లోని బోధనాభ్యసన ప్రక్రియలను పరిశీలించడం జరిగింది.దీనిలో భాగంగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించి,విద్యార్థులకు నాణ్యమైన మెరుగైన బోధన అందించడం మరియు విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించుటకై చేయాల్సిన కృత్యాలను వివిధ అంశాలను వారికి సూచించడం జరిగింది. ఈ పర్యటనలో మండల విద్యాశాఖ అధికారి!!!శ్రీనివాసరావు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సత్యనారాయణపురంలో నర్సరీని ప్రారంభించిన సర్పంచ్....

*సత్తుపల్లి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త*

మండల పరిధిలోని పాకలగూడెం పంచాయతీ పరిధిలో నీ సత్యనారాయణ పురం గ్రామంలో నూతనంగా నర్సరీని పనులను సర్పంచి ధారావతు సునీత ఉపసర్పంచి చిన్న శెట్టి మాధవ్ రావులు బుధవారం ప్రారంభించారు. పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ నర్సరీలో పండ్ల మొక్కలు పూల మొక్కలను పెంచి ప్రజలకు భవిష్యత్తులో అందించనున్నట్లు సర్పంచ్ ఉప సర్పంచ్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శృతి, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



# కుక్కల పంజాల నుంచి నక్కకు పునర్జన్మ..

## కానిస్టేబుల్ మానవతా స్పర్శ! రక్తస్రావంలో కొట్టుమిట్టాడుతున్న నక్కకు ప్రాణదానం.. భానోతు రామకృష్ణ మానవీయత! విధి మించిన దయ.. అరణ్య జీవికి అండగా నిలిచిన టీజీఎస్పీ కానిస్టేబుల్!





**భూర్గంపహాడ్ ప్రభాతవార్త :**

బూర్గంపాడు మండలం వేపలగడ్డ-నకిరేపేట గ్రామాల సమీపంలో చోటుచేసుకున్న ఒక ఘటన మానవత్వానికి నేటి రోజుల్లోనూ ప్రాణం ఉందని మరోసారి నిరూపించింది. అరుదైన జాతికి చెందిన ఓ నక్కను సుమారు పది కుక్కలు వెంబడించి దాడి చేస్తుండగా, ఆ దృశ్యాన్ని చూసిన టీజీఎస్పీ ఆరో బెటాలియన్‌కు చెందిన కానిస్టేబుల్ భానోతు రామకృష్ణ (ప్రస్తుతం భద్రాచలంలో విధులు నిర్వహిస్తున్నారు) చలించిపోయారు. ప్రాణభయంతో రక్తస్రావంలో కొట్టుమిట్టాడుతున్న నక్కను చూసి క్షణం కూడా ఆలస్యం చేయకుండా కుక్కలను తరిమికొట్టి, ప్రాణాలతో ఉన్న అరణ్యజీవిని కాపాడారు. గాయాలతో విలవిలలాడుతున్న నక్క పరిస్థితిని గమనించిన ఆయన వెంటనే స్థానిక ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాజగోపాల్‌కు సమాచారం అందించారు. ఆయన సహకారంతో మొరంపల్లి బంజర్ పీహెచ్‌సీకి తరలించి ప్రథమ చికిత్స అందించారు. దాడిలో నక్కకు ఒక కాలు పూర్తిగా తీవ్రంగా గాయపడటంతో వైద్యులు శస్త్రచికిత్స ద్వారా ఆ భాగాన్ని తొలగించి చికిత్స చేశారు. అనంతరం భద్రాచలం చెందిన జంతు ప్రేమికుడు కుమార్‌కు సమాచారం అందించగా, ఆయన సూచన మేరకు చికిత్స అనంతరం నక్కను ఫారెస్ట్ అధికారులకు అప్పగించారు. సాధారణంగా అడవిజంతువులను చూసి భయపడే సమాజంలో, ఒక పోలీస్ కానిస్టేబుల్ తన విధి పరిధిని మించి మానవత్వాన్ని ప్రదర్శించడం ప్రశంసనీయం. ఇది కేవలం ఒక నక్క ప్రాణం కాపాడిన ఘటన మాత్రమే కాదు.. అరణ్యజీవుల పట్ల మన బాధ్యతను గుర్తుచేసే సంఘటన. నేడు అడవులు సంకుచితమవుతున్న కొద్దీ గ్రామాల అంచుల్లోకి అడవి జంతువులు రావడం, కుక్కల దాడులకు గురికావడం పెరుగుతున్న వాస్తవం. ఇలాంటి సందర్భాల్లో మానవత్వంతో స్పందించే వ్యక్తులే నిజమైన "రియల్ హీరోలు". భానోతు రామకృష్ణ చేసిన పని అనేక మందికి ఆదర్శంగా నిలవాల్సిన సంఘటనగా చెప్పుకోవచ్చు.



## ఆదరించండి అభివృద్ధి చేస్తా...

### ఎన్నికల బరిలో కటుకూరు సుజాత ఇంటింటి ప్రచారంలో కారు జోరు

**కొత్తగూడెం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:**

తొలిసారిగా మీ ముందుకు వస్తున్నాను అఖండ మెజారిటీతో ఆశీర్వదించాలని టిఆర్ఎస్ పార్టీ 57 వ డివిజన్ అభ్యర్థిని కటుకూరి సుజాత ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీ బీ ఫారం తో బరిలో ఉన్న ఆమె బుధవారం విస్తృతంగా ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. భర్త కొండ్ర శేఖర్ తో కలిసి ఓటర్లను కలుసుకున్నారు. టిఆర్ఎస్ పార్టీతోనే వార్డుల అభివృద్ధి చెందుతాయి అని ప్రజలు టిఆర్ఎస్ బ్రహ్మరథం పట్టాలని కోరుకుంటున్నారు. ప్రతినిత్యం ప్రజలతో ఉంటూ వారి కష్టసుఖాలు పాలుపంచుకుంటున్న సుజాత శేఖరు ప్రజలు ఆప్యాయంగా ఆదరిస్తున్నారు. సుజాత పై నమ్మకంతో పాటు ప్రజలు ఎంత ఆమెకు ఓటు వేసి గెలిపించాలని ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. టిఆర్ఎస్ కార్యకర్తలు అనుచరులతో కలిసి పార్టీ జెండాలు పట్టుకొని నినాదాలు చేస్తూ ఉమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బుధవారం కార్పొరేషన్ వ్యాప్తంగా కారు జోరుగా విస్తృత ప్రచారం సాగింది.

## చింతలపూడి గెలుపు ఖాయం...

### ప్రజాదరణలో ముందంజలో ఉన్న చింతలపూడి శ్రావణి ప్రచారం జోరు పెంచిన సిపిఎం

**కొత్తగూడెం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:**



కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో 21వ డివిజన్ కార్పొరేటర్ పదవికికాంగ్రెస్ బలపరచిన సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న చింతలపూడి శ్రావణి జనాదరణ పొందుతున్నారు. ఆమె గెలుపును ఎవరు ఆపలేరంటూ ప్రజలు భావిస్తున్నారు. ప్రజాసేవ లక్ష్యంగా రాజకీయ లోకి వచ్చిన శ్రావణి ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ వాడవాడలా గడపగడపకు తిరిగి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలన్నీ అర్హులైన అందరికీ అందేలా చూస్తానని హామీ ఇచ్చారు .కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 21 వ డివిజన్ నుండి సమర్థవంతమైనాయకత్వంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి, విలుఆధారిత పాలనను లక్ష్యంగా పెట్టుకొని ముందుకు వెళ్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సుత్తి కొడవలి నక్షత్రం పై మీ అమూల్యమైన ఓటు వేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## భారీ ఊరేగింపుతో "దేవతా నిషానులు" గుడికి రాక

### మారాయిగూడెం జాతరకు తరలివచ్చిన భక్తజనం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త**

దుమ్ముగూడెం మండలంలోని చత్తీస్గఢ్ సరిహద్దునున్న మారాయిగూడెం గ్రామంలో గిరిజన ఇలవేల్పు దేవతలైన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు బుధవారం భక్తులు తరలివచ్చారు ఈనెల మూడవ తేదీ నుండి ఏడవ తేదీ వరకు మారాయిగూడెం గ్రామంలో శ్రీ సమ్మక్క సారలమ్మల జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది జాతర రెండవ రోజు గిరిజన సాంప్రదాయ నృత్యాలతో డప్పు వాయిద్యాలతో పూనకాలతో దేవత నిశానులను గుడికి తీసుకువచ్చారు రాత్రి 10 గంటలకు సారలమ్మ దేవత గుడికి వచ్చుట తదితర కార్యక్రమాలు వైభవంగా జరిగాయి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు అనేకమంది భక్తులు మారాయిగూడెం గ్రామం వచ్చి శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద పూజలు నిర్వహించారు ఇదిలా ఉండగా గురువారం తల్లి దేవత సమ్మక్క గుట్ట నుండి గుడికి వచ్చే కార్యక్రమం అంగరంగ వైభవంగా జరగనుంది జాతరకు వచ్చే భక్తులు సౌకర్యార్థం ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను చేసింది దేవరబాలలుగా సోడి శాంతమ్మ మడకం అచ్చమ్ములు నిర్వహించనున్నారు ఈ కార్యక్రమాల్లో జాతర కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



## అందరూ సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కలిగి ఉండాలి

### మణుగూరు డీఎస్పీ రవీంద్రారెడ్డి

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి04**

ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మణుగూరు డీఎస్పీ రవీంద్రా రెడ్డి అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా పీకేఓసీ 2 వ సైబర్ జాగృక్త దివస్ సందర్భంగా సింగరేణి కార్మికులకు సైబర్ నేరాలు, మోసాల పట్ల అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడతూ సింగరేణిలో బెట్టింగులతో పాటు ఇటీవల సైబర్ క్రైమ్ లు ఎక్కువ కావడం వల్ల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా వాట్సాప్ ల ద్వారా అధికంగా వచ్చే లింకులు ఓపెన్ చేయడం వల్ల అనేక విధాలుగా ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. ఎటువంటి లింక్స్ వచ్చినా వాటిని ఓపెన్ చేయవద్దన్నారు. మీకు సంబంధం లేని వ్యక్తులు ఫోన్ చేసిన లిఫ్ట్ చేయవద్దని కోరారు. పిల్లలకు ఫోన్లు ఇచ్చేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. గేమ్స్ ఆడేటప్పుడు వచ్చే లింకులు ఓపెన్ చేస్తే సైబర్ నేరగాళ్లు మన జేబులు ఖాళీ చేస్తారన్నారు. అత్యాశ వల్ల కూడా చాలామంది అనేకమంది చదువుకున్న వాళ్ళు కూడా సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడుతున్నారని ఎట్టి పరిస్థితుల్లో కూడా మీరు ఎక్కువ డబ్బులు ఆశ చూపించే గ్రూపులతో జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడితే వెంటనే 1930 కి ఫోన్ చేసి సైబర్ పోలీసులకు సమాచారం ఇస్తే వెంటనే సైబర్ పోలీసులు చర్యలు తీసుకుంటారన్నారు. డిజిటల్ అరెస్టు అనేది ఎక్కడా లేదని. ఎవరైనా ఫోన్ చేసి కేసులు అయ్యాయని వారెంట్ ఇష్యు అయ్యిందని చెప్పినా కూడా ఎవరూ భయపడకండ అన్నారు. డిజిటల్ అరెస్టు అంతా మోసమ న్నారు. తెలియని నంబర్స్ నుండి ఫోన్లు వస్తే వెంటనే డిలీట్ చేయాలని తెలిపారు. మనకు తెలిసిన వ్యక్తి నంబర్ నుండి వాట్సాప్ నుండి ఒక ఫోన్ వస్తుందన్నారు. అమౌంట్ కావాలని వచ్చే వాటిని కూడా నమ్మొద్దని డీఎస్పీ తెలిపారు.

పెట్టుబడులు పెట్టేటప్పుడు చాలా జాగ్రత్తలు పాటించాలని.. తెలియని వ్యక్తులు ఎవరైనా డబ్బులు ఇస్తాను, మా బంధువులకు, మిత్రులకు పంపమని చెబితే నమ్మవద్దన్నారు. ఈ రోజుల్లోతెలియని వ్యక్తులకు ఫోన్ చేసుకుని ఇస్తానని చెప్పినా కూడా నమ్మొద్దన్నారు. ఆన్లైన్లో పరిచయమయ్యే వారితో జాగ్రత్తగా ఉండాలని, అందరూ సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా జీయం దుర్గ రాంచందర్, సీఐ పాటి నాగబాబు, ఎస్వోటూ ఎం శ్రీనివాసచారి, డిజిఎం (పర్సనల్) ఎస్. రమేష్, ఎస్సై శ్రావణ్ కుమార్, సెక్యూరిటీ అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా ప్రముఖ వైద్యులు శెట్టిపల్లి నాగేశ్వరరావు సేవలు అభినంద నీయం.

**అమ్మ ఆకలి తీరిస్తే..చెట్లు అలసటనిస్తాయి.**

**పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత.**

**ఏన్కూరు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి.**

**పల్లి భాగ్యశ్రీ.**

*ఏన్కూరు,ఫిబ్రవరి 04, ప్రభాతవార్త :*

తల్లిదండ్రుల పేరుతో ట్రస్టును ఏర్పాటు చేసి ఏనుకూరు మండలంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఖమ్మం జిల్లా ప్రముఖ వైద్యులు శెట్టిపల్లి నా గేశ్వరరావు సేవలు అభినందనీయమని మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో )పల్లి భాగ్యశ్రీ అన్నారు.మండల పరిధిలోని కేసుపల్లి గ్రామానికి చెందిన..ఖమ్మం జిల్లా గ్యాస్ట్రో ఎంట్రాల జిస్ట్ ప్రముఖ వైద్యులు శెట్టిపల్లి నాగే శ్వరరావుకు జన్మనిచ్చిన తల్లిదండ్రులైన శెట్టిపల్లి నారాయణ..బసవమ్మ మె మోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఏనుకూరు లోని వైకుంఠధామంలో మొక్కలను నాటే కార్యక్రమాన్ని ఎంపీడీవో భాగ్యశ్రీ చే తుల మీదుగా ప్రారంభించారు. సుమారు200 వివిధరకాల మొక్కలతో పాటు కొబ్బరి మొక్కలను ప్రాంగణంలో నాటి నీళ్లు పోశారు.ఈ సందర్భంగా ఎంపీడీ వో భాగ్యశ్రీ మాట్లాడుతూ..అమ్మ ఆకలి తీరిస్తే..చెట్టు అలసట నిస్తాయని ఆ మె అన్నారు.శెట్టిపల్లి నారాయణ..బసవమ్మ ట్రస్ట్ తో పాటు ప్రముఖ వైద్యు లు శెట్టిపల్లి నాగేశ్వరరావు జిల్లాలో గత 25 సంవత్సరాలుగా మొక్కలు నా టుతూ పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్నారని..అదే విధంగా ప్రతి ఒ క్కరు పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడాలని ఆమె కోరారు. సుమారు రెండు లక్షల రూపాయలతో ఈ వైకుంఠ ధామంలో నాలుగు ఎకరాల స్థలం ఉ న్నప్పటికీ దానిలో ముళ్లపొదలు తొలగింపు..చెత్తాచెదారం..ఎక్కడ పడితే అ క్కడ నీరు నిల్వ ఉండకుండా కాలువలు తవ్వడం వంటి తదితర అభివృద్ధి పనులు ట్రస్ట్ ద్వారా చేపట్టి ఆదర్శంగా నిలిచారని ఆమె అన్నారు.అదే విధం గా బొడ్రాయి బజార్ నుంచి..శ్రీ మ ద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడిమీదుగా..వ్యవసాయ మార్కెట్ యార్డ్ వరకు ఉన్న రోడ్డును బాగు చేయ డంలో ట్రస్ట్ నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బాగు చేయించడం అభినం దనీయమని ఆమె అన్నారు.వైకుంఠధామంలో మొక్కలు నాటే కార్యక్రమం చే పట్టడం ప్రత్యేక అభినందనీయమని ఆమె అన్నారు.అందరి సహకారంతో వై కుంఠధామంను మరింత అభివృద్ధి చేయాలని ఆమె కోరారు.మానవాళి అవ సరాల కారణంగా పర్యావరణము దెబ్బతింటుందని..భవిష్యత్తు తరాలకు ప ర్యావరణాన్ని పరిపరిరక్షి ంచాలంటే ప్రధానంగా మొక్కలు నాటాలని ఆమె అ న్నా రు.రానున్న బావితరాల వారికి ఆక్సిజన్ కొరత లేకుండా చూడాల్సినబా ధ్యత మన అందరిపై ఉందని ఆమె అన్నారు.ఈరోజు మనం నాటే మొక్కలు రా బోయే భావితరాల వారికి ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె అన్నా రు.పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని ఆమె అన్నారు.అంత కు ముందు మండలంలో ప్రతి ఇంటికి..ప్రభుత్వ పాఠశాలలకు మొక్కలు పం పిణీ చేసి..రహదారుల వెంట మొక్కలు నాటడం వంటి వాటితో లక్షలకు పైగా మొక్కలు అందించారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల..ప్రభుత్వ ఆసుపత్రుల ను అభివృద్ధి చేశారు.మండల పరిధిలోని కేసుపల్లి గ్రామంలో సుమారు 20 లక్షల రూపాయలతో ప్రభుత్వ పాఠశాల భవనము..గ్రంథాలయము..త్రాగు నీటి బోరు..చెరువు పూడిక తీయడం వంటి పనులు చేశారు.ప్రముఖ వైద్యు డుగా జిల్లాలో రోగులకు సేవ చేయడంతో పాటు మండలంలో పర్యావరణ పరిరక్షణకు అనేక సేవలు అందిస్తున్నారు.శెట్టిపల్లి నాగేశ్వరరావు స్ఫూర్తితో గ్రామాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని ప్రజలు కోరు తున్నారు. ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ ధారావతు కృ ష్ణ,ఏఎంసి కార్యదర్శి బజార్,ట్రస్టు బాధ్యులు కర్యావుల కోటేశ్వరరావు,కొ వ్వూరి నాగేశ్వరరావు,కూరాకుల కోటేశ్వరరావు,చెక్రి,తదితరులు పాల్గొన్నా రు.



# నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలుఆర్డబ్ల్యూఎస్ ఏఈ

*కారేపల్లి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త*





వేసవికాలంలో గ్రామపంచాయతీలలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్డబ్ల్యూసీఐఈ నరేందర్ తెలిపారు. మండల పరిధిలోని రావోజి తండా గ్రామపంచాయతీలో బుధవారం సమ్మర్ వాటర్ ప్లానింగ్ విషయమై పాలకవర్గంతో నిర్వహించారు. గ్రామపంచాయతీలో మిషన్ భగీరథ కు సంబంధించి ఏడు రకాల రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీ పాలకవర్గాలు ప్రస్తుతం నడుస్తున్న మిషన్ భగీరథ నీటి సరఫరాను గమనిస్తూనే ఎప్పుడైనా సరఫరాలో అంతరాయం కలిగితే తీసుకోవాల్సిన చర్యలను తెలిపారు. మంచినీటి పైపులైన్లను ఎప్పటికప్పుడు గమనిస్తూ లీకేజీలు ఉంటే తక్షణమే మరమ్మతులు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నీటి సరఫరా జరగాలన్నారు.ఈ కార్యక్రమంలో, సర్పంచ్ బానోత్ బాలు నాయక్, పంచాయతీ కార్యదర్శి కొండపల్లి అనిల్ కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు పునాది పదవ తరగతి

**ఉత్తమ ఫలితాల సాధనకై కృషి చేయాలి**

**ఐటీడీఏ పీవోఆశ్రమ పాఠశాలల సందర్శన**

*కారేపల్లి ఫిబ్రవరి 4,ప్రభాతవార్త:*

విద్యార్థుల భవిష్యత్తుకు పునాది పదవ తరగతిని ఉపాధ్యాయులు సబ్జెక్టుల వారీగా పూర్తి సిలబస్ బోధించడం జరిగిందని ఆయా సబ్జెక్టులను విద్యార్థులు రివిజన్ చేస్తూ ఉత్తమ ఫలితాల సాధనకై కృషి చేయాలని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు.సింగరేణి మండల పరిధిలోని ఆశ్రమ పాఠశాలలను ఐటీడీఏ పీవో రాహుల్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు.ఉసిరికాయలపల్లి, రేలకాయలపల్లి ఆశ్రమ పాఠశాలల హాస్టల్ లో ఉన్న ఆహారం,మెనూ పరిశీలించి రేలకాయలపల్లి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.అనంతరం విద్యార్థులతో ముఖాముఖి గా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ప్రధానంగా విద్యార్థులు నిర్వహించి రాబోయే పదవతరగతి పరీక్షల కోసం విద్యార్థులు సన్నద్ధం కావాలని పలు సూచనలు చేశారు. పదవ తరగతికి సంబంధించి అన్ని సబ్జెక్టుల సిలబస్ ప్రాక్టీస్ కూర్చి ప్రధానంగా లెక్కల సబ్జెక్టు పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. లెక్కల సంబంధించి ప్రాబ్లమ్స్ చూడకుండా బ్లాక్ బోర్డుపై విద్యార్థులతో రాయించి చెప్పించారు. పదవ తరగతి విద్యార్థులు సబ్జెక్టులను రివిజన్ చేస్తూ అధిక మార్కులు తెచ్చుకోవాలని సూచించారుఅదేవిధంగా మూడు నాలుగు ఐదు తరగతుల విద్యార్థులకు ఉద్దీపకం పుస్తకం నుండిఇంగ్లీషు తెలుగు లెక్కలు చదివించి బ్లాక్ బోర్డ్ పై రాయించారు. జనరల్ నాలెడ్జ్ కు సంబంధించి ప్రశ్నలు అడిగి వాటి సమాధానాలు బోర్డుపై రాయించారు.పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థుల సందేహాలకు ఉపాధ్యాయులు అర్థవంతంగా నివృత్తి చెయ్యాలని సూచించారు.వసతి గృహాలు, కిచెన్,వంట సామాగ్రి, స్టోర్ రూమ్ పరిసరాలను పరిశీలించారు.పదవ తరగతి పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ఆశ్రమ పాఠశాలలో మౌలిక సదుపాయాల విషయమై తీసుకోవాల్సిన చర్యలపై ఇంజనీరింగ్ విభాగం వారితో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారులు డిడి విజయలక్ష్మి మ్మ,ఏటిడివో రమేష్, ఐటీడీఏ ఇంజనీరింగ్ అధికారులు డిఈ,ఏఈ హాస్టల్ హెడ్ మాస్టర్లు,వార్డెన్,ఉపాధ్యాయ సిబ్బంది



# ముచ్చర్ల లో పారిశుద్ధ్య పనులువాటర్ ట్యాంక్ పరిసరాలు పరిశుభ్రం

*కామేపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో బుధవారం పారిశుద్ధ్య పనులు నిర్వహిం చారు.సర్పంచ్ జాటోత్ జాయ్ లూసి ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది పారి శుద్ధ్య పనులు నిర్వహించారు.కొత్త వాటర్ ట్యాంక్ పరిసరాలలో ఉన్న పిచ్చి మొక్కల ను తొలగించారు.ఈ కార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శి పి.అనురాధ,10 వార్డు నెంబర్ మూడు మహేందర్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఐదవ వార్డులో పోటీ నుంచి తప్పుకుంటున్నాం

**బిఆర్ఎస్ కూటమి అభ్యర్థికే మద్దతు..యర్ర బాబు**

*వైరా టౌన్ ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపల్ ఎన్నికల్లో ఐదవ వార్డులో పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి యర్రాబాబు తెలిపారు.ఐదవ వార్డులో బిఆర్ఎస్, సిపిఎం కూటమి అభ్యర్థి కట్టా స్వరూపరాణికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆయన తెలిపారు. వైరా పట్టణ సిపిఐ కార్యకర్తల సమావేశం బుధవారం సిపిఐ మండల కార్యదర్శి యమాల గోపాలరావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో యర్రాబాబు మాట్లాడుతూ వైరా మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్, సిపిఎం కూటమితో సిపిఐకి ఎన్నికల అవగాహన కుదిరిందని. ఈ అవగాహనలో భాగంగా 15వ వార్డులో సిపిఐ అభ్యర్థిగా నల్లమోతు శైలజ పోటీ చేస్తుందన్నారు. మిగిలిన 19 వార్డుల్లో బిఆర్ఎస్, సిపిఎం అభ్యర్థులకు సిపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందన్నారు. ఐదవ వార్డులో పోటీ చేస్తున్న మిట్టపల్లి రాఘవరావుకు సిపిఐతో సంబంధం లేదని ఆ వార్డులోని ఓటర్లు బిఆర్ఎస్ అభ్యర్థి కట్టా స్వరూపరాణి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని యర్రాబాబు కోరారు. 5వ వార్డులో పోటీ కారణంగా 15వ వార్డులో గెలుపు అవకాశాలపై ప్రభావం చూపుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు యర్రబాబు తెలిపారు.స్థానిక పరిస్థితులు పార్టీ జిల్లా సమితి ఆదేశానుసారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. సిపిఐ కార్యకర్తలు వైరా మున్సిపల్ పరిధిలో బిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని బాబు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మండల సహాయ కార్యదర్శి ముటకొండ, పట్టణ నాయకులు గారపాటి అశోక్, దొబ్బల కృష్ణ, రామకృష్ణ, తగరం గురుమూర్తి, ఎస్కె జాని తదితరులు పాల్గొన్నారు.



## మంచి ప్రవర్తన కలిగి ఉండాలి

**- మణుగూరు మండల, పట్టణ సీపీఐ నాయకులు**



**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి04:**

సమయ పాలన పాటిస్తూ మంచి ప్రవర్తన కలిగి ఉండాలని, అందరూ కలిసిమెలిసి అన్నదమ్ములా ఐక్యంగా ముందుకు సాగాలని ఏఐటీయూసీ మణుగూరు మండల కార్యదర్శి గద్దం వెంకటేశ్వర్లు, సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్, మండల కార్యదర్శి జక్కుల రాజబాబు లు అన్నారు.బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో న బోసేట్టి సంపత్ అధ్యక్షతన నిర్వహించిన వైన్ షాప్ కార్మికుల అసోసియేషన్ సమావేశం వారు పాల్గొనిమాట్లాడారు. కార్మికుల సంక్షేమం కోసం వారి హక్కుల కోసం ఏఐటీయూసీ, సిపిఐ నిరంతరం మీకు అండగా నిలుస్తుందని, మీరు కూడా పార్టీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యవర్గ సభ్యులు అదెర్ల రాములు, వైన్ షాప్ అసోసియేషన్ కార్మికులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన హౌసింగ్ పిడి రవీంద్రనాథ్

**అశ్వాపురం,ప్రభాతవార్త,ఫిబ్రవరి04:**




అశ్వాపురం మండలంలోని, అమ్మెర్ల, అశ్వాపురం, గొందిగూడెం, తుమ్మలచెరువు, కోరెంవారిగుంపు గ్రామాలలో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇళ్ల నిర్మాణాలను హౌసింగ్ పిడి రవీంద్రనాథ్ భౌతికంగా తనిఖీ చేశారు.ఈ క్రమంలో లబ్ధిదారులతో మాట్లాడారు.ఇళ్ల నిర్మాణం ఏ విధంగా,ఏ దశలో ఉంది,బిల్లులు సకాలంలో పడుతున్నాయా,ఏమైనా సమస్యలు ఉన్నాయా అని లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి స్థితి గతులను తెలుసుకున్నారు.లబ్ధిదారుల విషయంలో,బిల్లుల చెల్లింపుల విషయంలో ఏదైనా సమస్యలు ఉత్పన్నమైతే తక్షణమే తన దృష్టికి తేవాలన్నారు.అలాగే అమ్మెర్ల గ్రామంలో గతంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ ఇళ్లు ఎంతమంది లబ్ధిదారులకు కేటాయించారు,ఇంకా ఏమైనా మిగిలి ఉన్నాయా,వాటిలో సౌకర్యాల గురించి తదితర వివరాలు సేకరించి తనకు ఇవ్వవలసిందిగా అధికారులను ఆదేశించారు.యల్ 3 లిస్టు లో ఉన్న లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి బిల్లుల చెల్లింపులను త్వరలోనే పూర్తి అయ్యేలా కృషిచేస్తామని, ఎవ్వరూ అధైర్య పడవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో వారి వెంట హౌసింగ్ ఎఈ లు ఉదయ్ కుమార్,ఉదయ్ కిరణ్,స్థానిక పంచాయతీ సర్పంచ్ లు,కార్యదర్శులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతి నిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 04:**



సింగరేణి మారు పేర్ల విజిలెన్స్ బాధితుల సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించిన ప్రజాప్రతినిధులకు మణుగూ రు ఏరియా సింగరేణి మారు పేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితులు, వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మణుగూరులో బుధవారం వారు విలేకరుల తో మాట్లాడారు.సింగరేణి సంస్థలో సుమారు 30 సంవత్సరాల పాటు నిరుపమానమైన సేవలు అందించి, అనారోగ్య కారణాల వల్ల కార్పోరేట్ మెడికల్ బోర్డు ద్వారా మెడికల్ ఇన్వాలిడేషన్ పొందిన కార్మికుల కుటుంబాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య "మారు పేర్లు" (విజిలెన్స్ పెండింగ్ కేసులు). ఈ దీర్ఘకాలిక సమస్యపై సానుకూలంగా స్పందించి, శాసనసభలో గళమెత్తిన ప్రజాప్రతినిధులకు బాధితులందరి తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మా సమస్య పట్ల ప్రత్యేక శ్రద్ధహించినందుకు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ఠాకూర్ కి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకి, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకి ఇతర కోల్ బెల్ట్ ఏరియా ఎమ్మెల్యేలకు, ఐదు జాతీయ యూనియన్ నాయకులకు మా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కేవలం మారు పేర్లు ఉన్నాయనే కారణంతో విజిలెన్స్ అధికారులు గత 15 సంవత్సరాల నుండి మాకు రావాల్సిన డిపెండెంట్ ఉద్యోగాలను నిలిపివేశారు. దీనివల్ల ఎంతోమంది కార్మిక బిడ్డలు ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. గతంలో లేబర్ కమీషన్ (ఆర్ ఎల్ సీ) సమక్షంలో జరిగిన ఒప్పందం ప్రకారం మాకు న్యాయం చేయాలని కోరారు.ప్రజాప్రతినిధుల చొరవతో మా సమస్య త్వరలోనే పరిష్కారమవుతుందని, మా కుటుంబాలకు త్వరలోనే ఉద్యోగ నియామకాలు లభిస్తాయని మేము ఆశాభావంతో ఉన్నామని అన్నారు. మా పట్ల మీరు చూపిన ఆదరణకు మేము ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. ఈ సమావేశంలో పి. సూరయ్య, కే. రమేష్, బీ. నాగేష్, ఏ. నరేష్, ఏ. రంజిత్ కుమార్, సీ హెచ్. పెంటయ్య, ఏ సైదులు, కే. బాలు, ఏ. రవి కుమార్ లు పాల్గొన్నారు.

## సింగరేణి డైరెక్టర్ (ఈఅండ్ఎం)ను కలిసిన టీబీజీ కేఏస్ నాయకులు

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 04:**



మణుగూరు ఏరియా నందు కార్మికులు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డైరెక్టర్ (పా) పేరిట డైరెక్టర్ మొకాళ్ళ తిరుమల రావు (ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్)ను బుధవారం మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం లో బంగారి పవన్ కుమార్ మునిగేల నాగేశ్వర రావు, సుద్దాల సంపత్ కుమార్ పి కె నాగరాజు, మొద్దుల ప్రవీణ్, అజ్మీరా అశోక్,కొండాపురం భూగర్భ గని ఫిట్ సెక్రటరీ ఇమ్రాన్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఇస్రాయిద్ ఇమ్రాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదుల విధుల బహిష్కరణ

**కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :**



చేవెళ్ల బార్ అసోసియేషన్ సభ్యురాలైన యువ మహిళా న్యాయవాది కుమారి స్వప్న బుధవారం ఉదయం అతి దారుణంగా, అత్యంత కిరాతకంగా హత్య చేయబడటం పట్ల తెలంగాణ రాష్ట్ర న్యాయవాదులు తీవ్ర దిగ్భ్రాంతి మరియు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ దారుణమైన ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ ఆఫ్ తెలంగాణ రాష్ట్రం అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎన్. అమరేందర్ రెడ్డి మరియు కార్యవర్గ సభ్యుల పిలుపుమేరకు, గురువారం రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ న్యాయవాదులు విధుల బహిష్కరిస్తున్నారు. ఈ విధుల బహిష్కరణలో భాగంగా, న్యాయస్థానాల ప్రధాన గేట్ల వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు నిర్వహించి, నిరసన స్లోగన్స్ ఇవ్వడం జరుగుతోంది. ఈ ఘటన ఒక న్యాయవాదిపై మాత్రమే కాకుండా, మొత్తం న్యాయవ్యవస్థపైనే జరిగిన దాడిగా ఫెడరేషన్ అభిప్రాయపడింది. న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని, దోషులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, ఇలాంటి దారుణ సంఘటనలు భవిష్యత్తులో న్యాయవాదులపై పునరావృతం కాకుండా చూడాల్సిన పూర్తి బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఫెడరేషన్ డిమాండ్ చేసింది.

## ఘనంగా తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం

**పినపాక, ప్రభాతవార్త,ఫిబ్రవరి 4:**



తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని మండల కేంద్రంలో గల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్,జాతిపిత మహాత్మా గాంధీ, మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.సామాజిక సమానత్వం, న్యాయం,సోదరభావం ప్రాధాన్యతను గుర్తు చేశారు.కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్,సీనియర్ సహాయకులు వై.శ్రీనివాసరావు, జూనియర్ సహాయకులు అఖిల్,జిపిఓలు సతీష్ కుమార్,వెంకటమ్మ, లక్ష్మయ్య,నాగయ్య, నాగరాజు, రామకృష్ణ, నవీన్,యువకుమార్, ముద్రాక్షకులు రవికుమార్, భూభారతి ఆపరేటర్ అఖిల్తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధులపై అవగాహన

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 04:**



వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా మణుగూరు పి హెచ్ సి లో క్యాన్సర్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నిశాంత్ నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల లక్షణాలు, కారణాలు, నివారణ చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. క్యాన్సర్ను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా సమయానికి చికిత్స తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, అందువల్ల ప్రతి ఒక్కరూ నియమిత ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీల్, డాక్టర్ పావని, డాక్టర్. పరంగిణి (హెల్త్ ఎడ్యుకేటర్), రాంప్రసాద్ (హెల్త్ అసిస్టెంట్), రాధ (ఏ ఎన్ ఎం), కృష్ణ (హెల్త్ అసిస్టెంట్), ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే

**- పలు బాధిత కుటుంబాలను పరామర్శ**

**పినపాక,ప్రభాతవార్త,ఫిబ్రవరి 4:**

.బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మండలంలో బుధవారం పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మండల పరిధిలోని మల్లారం గ్రామానికి చెందిన బండి లక్ష్మి అనారోగ్య కారణముతో మృతి చెందగా దశదిన కర్మలకు హాజరై బాధిత కుటుంబ సభ్యుల్ని కలిసి పరామర్శించారు. ఏలాపురం గ్రామానికి చెందిన ఎగ్గాడి రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా బాధిత కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు, తాజా,మాజీ బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

